E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 17-08-2025 (వారం) ఆదివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com




అక్రమ పద్ధతులపై ప్రేక్షకపాత్ర పోషించలేం » 3లో


మస్క్ తొలగించిన సీఈవో.. మళ్లీ 'ప్యార లల్'గా దూసుకొచ్చాడు! » 4లో



యాషెస్ ట్రిపుల్ సెంచరీ వీరుడు, ఆసీస్ దిగ్గజం కన్నుమూత » 6లో



అన్ని వేళ్లు నావైపే.. తప్పంతా నాదేనట!: మలైకా అరోరా » 5లో



మ్యాక్స్‌వెల్ మెరుపులు.. ఓడిపోయే మ్యాచ్‌లో గెలిచిన ఆసీస్ » 6లో



# ట్రంప్, పుతిన్ భేటీ

## నేపథ్యంలో భారత్‌కు ఉపశమనం

- రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలిపివేత దిశగా పరిణామాలు
- 25% అదనపు సుంకాల అమలు నిలిచిపోయే అవకాశం!
- రెండో విడత సుంకాలు ప్రస్తుతానికి అవసరం లేదు
- పుతిన్‌తో భేటీ సానుకూలం.. భూభాగాల అప్పగింతపై చర్చ
- శాంతి ఒప్పందానికి జెలెన్స్కీ ముందుకు రావాలి: ట్రంప్
- మా భద్రతకు అమెరికా, యూరప్ హామీ ఇవ్వాలి: జెలెన్స్కీ
- రేపు వాషింగ్టన్‌లో ట్రంప్, జెలెన్స్కీ చర్చలు
- కొన్ని భూభాగాల్ని రష్యాకు అప్పగించడమే పరిష్కారం!
- తొలి నుంచి పుతిన్ డిమాండ్ ఇదే.. ఆ దిశగానే సంధి!



వాషింగ్టన్, ఈకబురు,: ఉక్రెయిన్‌రష్యా యుద్ధం ముగింపు దిశగా అడుగులు పడుతున్నాయా? యుద్ధానికి మూల కారణాల్లో ఒకటైన భూభాగాల అప్పగింత ఓ కొలిక్కి వస్తుందా? అలాస్కాలో చర్చలు సఫలమయ్యాయని ట్రంప్, పుతిన్ ఇద్దరూ గట్టిగా చెప్పడం, ఇక అంతా ఉక్రెయిన్, యూరప్ దేశాల చేతిలోనే ఉందని ట్రంప్ ప్రకటించడం ఇందుకు సంకేతమేనా? యుద్ధం ముగింపునకు వస్తే రష్యాపై ఆంక్షలు తొలగుతాయా? ఆ ఆంక్షల వల్ల అమెరికా సుంకాల మోతబారినపడిన భారత్‌కు ఉపశమనం లభిస్తుందా?.. ఈ ప్రశ్నలన్నింటికీ. ట్రంప్, పుతిన్ భేటీ తర్వాతి పరిణామాలు సానుకూల సంకేతాలు ఇస్తున్నాయి. రష్యాతోపాటు భారత్‌పై ఆంక్షలు, సుంకాలు పెంచుతానంటూ హూంకరించిన ట్రంప్.. ప్రస్తుతానికి అవేమీ లేనట్టేనని చెప్పడం కూడా మంచి పరిణామమని భారత వర్గాలు చెబుతున్నాయి. అయితే భూభాగాల అప్పగింతకు జెలెన్స్కీ నిరాకరిస్తుండటం, ఇన్నాళ్లూ ఉక్రెయిన్ అంశంలో కీలకంగా వ్యవహరించిన యూరోపియన్ దేశాలు చర్చల్లో తమను భాగస్వామ్యం చేయలేదన్న కినుకతో ఉండటం వంటివి ఇబ్బందిగా మారాయి. ఏదేమైనా సోమవారం అమెరికాలో జరిగే ట్రంప్, జెలెన్స్కీ భేటీ తర్వాత దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. తరువాయి 2లో



# ఓట్ చోరీపై తాడో పేడో!

- బిహార్‌లో నేటి నుంచి రాహుల్ 'ఓట్ అధికార్ యాత్ర'
- 20 జిల్లాల్లో 16 రోజులు
- పెద్ద ఎత్తున పాల్గొననున్న ఇండియా కూటమి పార్టీలు
- ఇది ఎస్ఐఆర్‌పై యుద్ధం
- భారత ప్రజాస్వామ్య చరిత్రలో మైలురాయి: కాంగ్రెస్

*ఓట్ చోరీ పై తాడో పేడో తేల్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమస్థాయిలో విజృంభించేందుకు సిద్ధమైంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) పేరిట 65 లక్షల ఓట్లను తొలగించడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ*

తరువాయి 2లో

# భారత్‌కు శుభాంశు శుక్లా.. మోదీతో భేటీ అయ్యే అవకాశం..!



ఈ కబురు,: యాక్సియం-4 మిషన్‌తో భారత రోదసి చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు వ్యోమగామి శుభాంశు శుక్లా . ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన భారత్‌కు పయనమయ్యారు. రాగానే ప్రధాని మోదీ తో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

తరువాయి2లో

# ప్రాజెక్టులకు జోరుగా వరద!



- గోదావరిలో కడెం ప్రాజెక్టుకు 2 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- కృష్ణాలో సాగర్‌కు 1.99 లక్షల క్యూసెక్కుల ప్రవాహాలు

తరువాయి3లో

# ఆదిలాబాద్ వణికింది.. ములుగు మునిగింది..



- ములుగు జిల్లా గోవిందరావుపేటలో 22 సెం.మీ
- ఆదిలాబాద్ జిల్లా తాంసిలో 17 సెం.మీ.
- మంచిర్యాల జిల్లాలో గంటన్నరలో 12.5 సెం.మీ వర్షపాతం
- పొంగిపొర్లుతున్న వాగులు
- భూపాలపల్లిలో 19 గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్ : ఐఎండీ



తరువాయి3లో

# నేను ఎవరినీ శత్రువుగా చూడటం లేదు

- నిజమైన ఉద్యమకారులెవరూ చెప్పుకోరు
- నాకు శత్రువు కావాలన్నా ఓ స్థాయి ఉండాలి
- నా కోపాన్ని ప్రదర్శించుకోవడానికి సీఎంని కాలేదు
- అలా వినియోగిస్తే నాకంటే మూర్ఖుడు ఉండరు
- వారి దుఃఖానికి నా గెలుపు చాలు
- వాళ్లు చేసుకున్న పాపాలకు వాళ్లే పోతారు
- 109 దేశాల సుందరీమణులతో తెలంగాణ గేయం పాడించా.. సీఎంగా ఇది నేను సాధించిన విజయం
- ధర్మ గంట మాదిరిగా అందుబాటులో ఉంటున్నా
- అందెశ్రీ 'హసిత బాష్పాలు' ఆవిష్కరణలో రేవంత్‌రెడ్డి




హైదరాబాద్, ఆగస్టు 16 ఈకబురు,: ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం ద్వారా కొంతమందికి ఫామ్‌హౌస్‌లు, టీవీలు, పేపర్లు, వేల కోట్ల ఆస్తులు వచ్చాయని, అయినా ఇంకా తాము ఉద్యమకారులమేనని వాళ్లు చెప్పుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. చాలా మంది తాము ఉద్యమకారులమని చెప్పుకొంటున్నారని, కానీ, నిజమైన ఉద్యమకారులెవరూ అలా చెప్పుకోరని, అందుకు ఉదాహరణ అందెశ్రీ అని వ్యాఖ్యానించారు. ప్రముఖ కవి అందెశ్రీ ప్రచురించిన 'హసిత బాష్పాలు' పుస్తకావిష్కరణ సభ శనివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. "గూడ అంజన్న, దాశరథి, కాళోజీ, గద్దరన్న, అందెశ్రీ, గోరటి వెంకన్న వంటివారు పోరాటానికి, తిరుగుబాటుకు, ధిక్కార స్వరానికి వేదికయ్యారు.

తరువాయి 2లో

# అధిక వర్షాల నేపథ్యంలో ఆర్‌అండ్ బీ అధికారులు హై అలర్ట్ గా ఉండాలి



- తెగిన రోడ్లు, కల్వర్టుల వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి
- అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్ లోనే ఉంటూ, క్షేత్ర స్థాయి పరిస్థితులు పర్యవేక్షించాలి
- ఏ మాత్రం అలసత్వం వహించొద్దు, ఎవరూ సెలవు పై వెళ్లొద్దు
- - రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

ఈ కబురు, హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులు హై అలెర్ట్ గా ఉండాలనీ రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు వివరాలపై శనివారం ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,ఇతర ఆర్‌అండ్ బి ఉన్నతాధికారులతో మంత్రి మాట్లాడారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వచ్చిన వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఆర్‌అండ్ బీ పరిధిలో 454 చోట్ల సమస్య ఏర్పడిందని, అందులో 629 కి.మీ రోడ్డు దెబ్బతిందని, 22 చోట్ల రోడ్డు తెగిపోతే

తరువాయి 2లో



# ట్రంప్ ను కలిసింది అసలు పుతిన్ కాదా?..

## బాడీ డబుల్ పై జోరుగా చర్చ.. మోడీ, రాహుల్ కు బాడీ డబుల్?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ భేటీ ప్రపంచ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఉప్పు నిప్పులా ఉండే ఈ ఇరు దేశాధ్యక్షులు భేటీ కావడం సర్వత్రా ఉత్కంఠ రేపింది. అలాస్కా వేదికగా జరిగిన ఇరువురు నేతల భేటీ వాడీవేడీగా సాగుతుందని అంతా భావించారు. కానీ అందుకు పూర్తిగా భిన్నంగా ట్రప్‌పుతిన్ చాలా ఆత్మీయంగా కనిపిచండం అదరినీ ఆశ్చర్యపరిచింది. అంతా సాఫీగా జరిగిన ఈ భేటీపై ఇప్పుడు సరికొత్త చర్చ సోషల్ మీడియాలో జరుగుతోంది. ట్రంప్ ను కలిసింది నిజమైన పుతిన్ కాదని పుతిన్ 'బాడీ అంటూ జోరుగా చర్చ జరుగుతోంది. ట్రంప్ తో సమావేశంలో పుతిన్ హావభావాలపై నెటిజన్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.పుతిన్ అంటే వెంటనే గుర్తుకు వచ్చేది కేజీబీ వాకింగ్ స్టైల్. గతంలో రష్యాకు చెందిన కేజీబీ గూడాచారిగా పని చేసిన పుతిన్ కుడి చేతిన కదిలించకుండా ఎడమచేతిని కదిలిస్తూ నడుస్తుంటారు. ఇది ఆయన ట్రెండ్ గా మారిపోయింది. తాజాగా అయితే ట్రంప్ తో భేటీ సందర్భంగా పుతిన్ ట్రేడ్ మార్క్ అయిన గన్ స్లింగర్ వాక్ లేదని ముఖ్యంగా ఆయన తన కుడి చేతిని కలిలిస్తున్నాడని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

తరువాయి3లో

# పోలవరం కాఫర్ డ్యామ్‌పై ఎందుకు మౌనం?



» 2లో

మొదటి పేజీ తరువాయి

# దేశానికి కవచంలా 'సుదర్శన చక్రం'



ఇప్పుడిక జెలెన్‌స్కీ చేతిలో ఉంది: ట్రంప్

పుతిన్‌తో భేటీ అనంతరం ఎయిర్‌ఫోర్స్ విమానంలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ''పుతిన్‌తో భేటీ చాలా బాగా జరిగింది. రెండో విడత సుంకాల విధింపు ప్రస్తావన ప్రస్తుతానికి అవసరం లేదనుకుంటున్నాను. రెండు, మూడు వారాల్లోనో, ఆ తర్వాతనో దీనిపై ఆలోచిస్తా. ఒకవేళ ఇప్పుడే విధిస్తే అది వాళ్ల (రష్యా, మిత్రదేశాల)కు తీవ్రమైన దెబ్బ'' అని పేర్కొన్నారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు నిలిపివేస్తోంటూ.. రష్యా ఒక పెద్ద చమురు కొనుగోలుదారును కోల్పోయిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇక పుతిన్‌తో సుమారు 3గంటల పాటు చర్చలు జరిపిన విషయాన్ని గుర్తు చేస్తూ.. యుద్ధ విరమణ అంశం ఇప్పుడు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, యూరోపియన్ దేశాల చేతిలో ఉందని ట్రంప్ పేర్కొన్నారు. త్వరగా ఒప్పందం చేసుకోవాలని సూచించారు. రష్యా బలమైన దేశమని, ఉక్రెయిన్ కాదని వాఖ్యానించారు ఇరుదేశాల్లో బందీలుగా ఉన్న వేలాది మంది యుద్ధ ఖైదీలు త్వరలోనే విడుదలవుతారని చెప్పారు.

రేపు ట్రంప్, జెలెన్‌స్కీ భేటీ

పుతిన్‌తో ట్రంప్ భేటీ, యుద్ధం నిలిపివేతపై చర్చల నేపథ్యంలో సోమవారం అమెరికాలోని వాషింగ్టన్‌లో ట్రంప్‌తో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ భేటీకానున్నారు. పుతిన్‌తో భేటీ అయి వాషింగ్టన్‌కు తిరిగి వెళ్తున్న ట్రంప్‌తో గంటన్నర పాటు ఫోన్‌లో మాట్లాడానని జెలెన్‌స్కీ వెల్లడించారు. ఉక్రెయిన్ భద్రత కోసం శాంతి చర్చల ప్రక్రియలతో అమెరికాతోపాటు యూరప్ దేశాల భాగస్వామ్యం కూడా కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉక్రెయిన్ భద్రతకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే భూభాగాల అప్పగింత కోసం పుతిన్ డిమాండ్ చేసినట్లు జెలెన్‌స్కీకి ట్రంప్ వివరించారని.. దీనికి జెలెన్‌స్కీ నిరాకరించారని కీవ్ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు జెలెన్‌స్కీతో చర్చల్లో సానుకూలత వస్తే.. త్వరలో పుతిన్‌తో మరో సమావేశం ఏర్పాటు చేస్తామని ట్రంప్ పేర్కొన్నారు.

యుద్ధం త్వరగా ముగియాలి: భారత్

ట్రంప్, పుతిన్ చర్చలను భారత్ స్వాగతించింది. ''శాంతి కోసం వారు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం. దౌత్యం, చర్చల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధం వీలైనంత త్వరగా ముగియాలని ప్రపంచం కోరుకుంటోంది'' అని విదేశాంగ శాఖ పేర్కొంది.

20% భూభాగాల అప్పగింతే.. శాంతి?

ఉక్రెయిన్ అంశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌దే పైచేయి అవుతోంది. రష్యా చేస్తున్న డిమాండ్లకు అనుగుణంగానే యుద్ధ విరమణ, శాంతి ఒప్పందం దిశగా పరిణామాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉక్రెయిన్‌లో భాగంగా ఉన్న ఖేర్సన్, జపొరిజియా, డోనెట్స్క్, లుహాన్స్క్ ప్రాంతాలు, క్రిమియా ద్వీపకల్పం తమవేనని రష్యా ఎప్పటినుంచో వాదిస్తోంది. ఈ ప్రాంతాలను తమకు అప్పగించాలని కోరుతోంది. దానికితోడు రష్యాకు శత్రుదేశాల కూటమి అయిన నాటోలో ఉక్రెయిన్ చేరడానికి ప్రయత్నించడమూ పుతిన్‌కు ఆగ్రహం తెప్పించింది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌పై యుద్ధం మొదలుపెట్టారు. యుద్ధానికి 'మూల కారణాలు' ఇవేనని, అవి పరిష్కారమైతే యుద్ధం ప్రసక్తే ఉండదని ప్రకటించారు. రష్యా కోరుతున్న ప్రాంతాలు ఉక్రెయిన్ మొత్తం భూభాగంలో 20శాతం మేర ఉంటాయి. ఇందులో క్రిమియా ద్వీపకల్పాన్ని, డోనెట్‌స్క్‌లో చాలా భాగాన్ని 2014లోనే రష్యా ఆక్రమించింది. తాజాగా యుద్ధంలో మొత్తం లుహాన్‌స్క్‌తోపాటు ఖేర్సన్, జపొరిజియా రీజియన్లలో చాలా భాగం రష్యా ఆధీనంలోకి వెళ్లాయి. అయితే వీటిని అధికారికంగా, శాశ్వతంగా అప్పగించాలని రష్యా డిమాండ్ చేస్తోంది. ఇక శాంతి ఒప్పందంలో భాగంగా భూభాగాల మార్పిడి ఉంటుందని ట్రంప్ వారం రోజుల క్రితమే చెప్పారు. పుతిన్‌తో భేటీ తర్వాత కూడా.. భూభాగాల అప్పగింత కోసం రష్యా డిమాండ్ చేస్తోందని, ఇప్పుడంతా జెలెన్‌స్కీ చేతిలోనే ఉందని ట్రంప్ స్పష్టంగా వెల్లడించారు. ఈ క్రమంలో రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగింపునకు వచ్చినట్టేని.. భారత్‌కు ఉపశమనమేనని భారత అధికారులు చెబుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే భారత్‌పై అమెరికా అడ్డగోలు సుంకాలు విధించిందని గుర్తు చేస్తున్నారు. యుద్ధం సద్దుమణిగితే.. రష్యాతో పాటు భారత్‌పైనా ఆంక్షలు, సుంకాలు తొలగిపోయే అవకాశాలు ఎక్కువని చెబుతున్నారు. భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకం అమల్లోకి వచ్చే ఆగస్టు 27వ తేదీనాటికి అంతా కొలిక్కి రావొచ్చని... ఈ అదనపు సుంకాలను తొలగించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



మొదటి పేజీ తరువాయి

## అధిక వర్షాల నేపథ్యంలో ఆర్అండ్ బీ అధికారులు హై అలర్ట్ గా ఉండాలి



ఈ కబురు, హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులు హై అలెర్ట్ గా ఉండాలనీ రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజా రవాణాకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తెగిన రోడ్లు, కల్వర్టులు వద్ద తాత్కాలిక పునరుద్ధరణ చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు వివరాలపై శనివారం ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఆర్అండ్ బి ఉన్నతాధికారులతో మంత్రి మాట్లాడారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వచ్చిన వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఆర్అండ్ బీ పరిధిలో 454 చోట్ల సమస్య ఏర్పడిందని, అందులో 629 కి.మీ రోడ్డు దెబ్బతిందని, 22 చోట్ల రోడ్డు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్దరణ చేసి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేశామన్నారు. 171 చోట్ల లో ఇంకా కాజ్ వే లు, కల్వర్టులు వరద ప్రవాహం ఉందని, రాకపోకలకు ఇబ్బంది ఉన్న 108 ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన 71చోట్ల క్లియర్ చేశామని, మిగతా చోట్ల వేగంగా క్లియర్ చేస్తున్నామని అన్నారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్లు మూసివేశామన్నారు. మొత్తంగా 147 చోట్ల లో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించాలని గుర్తించామని మంత్రి పేర్కొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఇంకా రెండు మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ఆర్ అండ్ బి అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆర్అండ్బి ఇంజనీర్లు కల్వర్టులు, లో లెవెల్ బ్రిడ్జిలు, కాజ్ వే ల వద్ద విధిగా తరచూ క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తూ ప్రాణనష్టం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలనీ సూచించారు. అందుకు పోలీస్, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. 24/7 ఆర్అండ్ బి అధికారులు అప్రమత్తంగా ఉన్నారని, ప్రత్యేకంగా జిల్లా సర్కిల్స్ వారిగా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి రాష్ట్ర ఆర్ అండ్ బి కంట్రోల్ సెంటర్ కు అటాచ్ చేసి మానిటరింగ్ చేస్తున్నామని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ మంత్రికి తెలిపారు. రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు, వరదలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టుల పూర్తి స్థాయి వివరాలు పంపాలని జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్లను ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఫీల్డ్ మానిటరింగ్ చేయాలని స్టేట్ రోడ్స్ చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ ను మంత్రి ప్రత్యేకంగా ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర మొత్తం జిల్లాల వారీగా ఆర్ అండ్ బి 37 డివిజన్ల పరిస్థితులు, ఫీల్డ్ ఇంజనీర్లతో ఎప్పటికప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అలెర్ట్ గా ఉన్నామని సి.ఈ మోహన్ నాయక్ మంత్రికి వివరించారు. పాడైన రోడ్లు, వంతెనలకు సంబంధించి శాశ్వత నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించాలనీ మంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. అధికారులు జిల్లా హెడ్ క్వార్టర్ లోనే ఉండాలనీ, క్షేత్ర స్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తనకు చేరవేయాలన్నారు. స్టేట్ ఎన్ హెచ్ రోడ్ల కు సంబంధించిన వివరాలు ఇంచార్జి ఈఎన్సి జయ భారతి, ఆర్వోబి, ఆర్ యు బి ల వద్ద పరిస్థితిని సి.ఈ రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఏ మాత్రం అలసత్వం వహించొద్దనీ.. ఆస్తి నష్టం జరిగితే మళ్లీ పునరుద్ధరించుకుంటాం కానీ ప్రాణ నష్టం జరిగితే తిరిగి తేలేమని ప్రతి ఒక్క ఆర్ అండ్ బి ఇంజనీర్ బాధ్యతతో మెలగాలని, మరో రెండు రోజులు ఎవరూ సెలవు పై వెళ్లొద్దని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఆర్ అండ్ బి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన చర్యలు, క్షేత్ర స్థాయిలో చూపిన పని తీరును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని వారికి చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

## ఓట్ చోరీపై తాడో పేడో!



ఈ-కబురు, పట్నా, ఆగస్టు 16: 'ఓట్ చోరీ'పై తాడో పేడో తేల్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమస్థాయిలో విజృంభించేందుకు సిద్ధమైంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బిహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్) పేరిట 65 లక్షల ఓట్లను తొలగించడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ.. దీనిని మరింత తీవ్రతరం చేయనుంది. ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యాన్ని తెలియజేయడంతోపాటు, ఎస్ఐఆర్ ద్వారా ఓటు హక్కుపై జరుగుతున్న దాడిని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదివారం నుంచి 'ఓట్ అధికార్' పేరుతో యాత్ర చేపట్టనున్నారు. సెప్టెంబరు 1వ తేదీ వరకు నిర్వహించే ఈ యాత్ర మొత్తం 16 రోజులు పాటు 20 జిల్లాల్లో కొనసాగుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు అఖిలేశ్ ప్రసాద్ సింగ్ తెలిపారు. శనివారం ఆయన పట్నాలో మాట్లాడుతూ... యాత్ర జరిగే 16 రోజుల పాటు రాహుల్ గాంధీ బిహార్‌లోనే ఉంటారని, సెప్టెంబరు 1న రాష్ట్ర రాజధాని పట్నాలో యాత్ర ముగియనుందని వివరించారు. "ఓట్ అధికార్ యాత్రను ససారం నుంచి ఆదివారం రాహుల్ గాంధీ ప్రారంభిస్తారు. దీనికి సంబంధించిన అన్ని అనుమతులు ఇప్పటికే తీసుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా బ్లాక్ తరఫున నిర్వహించే ఈ యాత్రను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాం. సుమారు 15 రోజుల పాటు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. యాత్రను ముందుండి నడిపించనున్నారు. ఈ నెల 20, 25, 31 తేదీల్లో మినహా.. మిగిలిన అన్ని రోజులు యాత్ర కొనసాగుతుంది. తొలిరోజు యాత్రలో రాహుల్‌తో కలిసి ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సహా ఇండీ కూటమి నేతలు పాల్గొంటారు. మాతో కలిసివచ్చే ఇతర పార్టీల నాయకులను కూడా కలుపుకొని వెళ్తాం." అని అఖిలేశ్ ప్రసాద్ సింగ్ అన్నారు. ఈ యాత్రను ఎస్ఐఆర్‌పై యుద్ధంగా అభివర్ణించారు. మరో నేత పవన్ ఖేరా మాట్లాడుతూ.. ఈయాత్ర భారత ప్రజాస్వామ్య చరిత్రలో అతిపెద్ద మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. "ఓటు దొంగిలించడమేకాదు.. ప్రజల గుర్తింపును కూడా దొంగిలిస్తున్నారు." అని ఖేరా విమర్శించారు

మొదటి పేజీ తరువాయి

# నేను ఎవరినీ శత్రువుగా చూడటం లేదు



ప్రజలకు స్ఫూర్తిని, స్వేచ్ఛను, సా మాజిక న్యాయాన్ని, సమాన అవకాశాలను కల్పించేందుకు వారు సర్వం కోల్పోయి.. అండగా నిలబడ్డారు. చేగువేరా నుంచి అందెశ్రీ వరకు ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చారు. లక్షలాదిమందిని ఉద్యమం వైపు నడిపించారు. ఆస్తులు, అంతస్తులు కోల్పోయారు. చివరికి వారి కుటుంబాలు కూడా నిర్లక్ష్యానికి గురయ్యాయి. మరి, వీరి కుటుంబాలు ఇలా ఎందుకు నిర్లక్ష్యానికి గురయ్యాయి!? కొంతమందికి వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయన్నది నాకు అర్థం కావడం లేదు. ఈ విషయంపై అందెశ్రీనే స్పష్టత ఇవ్వాలి'' అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమకారులమనే గొప్ప పదాన్ని రాజకీయ నేతలు ఆపాదించుకుంటే అది సరైనది కాదేమోనని రేవంత్ అభిప్రాయపడ్డారు. ఉద్యమమే నేపథ్యంగా రాజకీయ ప్రయోజనాన్ని ఆశించి.. దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని, పేరు బంధం, పేగు బంధం తెంచుకుని దేశానికి నాయకుడిని కావాలనే దురాశతో బయలుదేరితే ఉన్నది పోయింది.. ఉంచుకున్నదీ పోయిందనే పరిస్థితి రాష్ట్రంలో వచ్చిందని పరోక్షంగా కేసీఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. కానీ, అందెశ్రీ, గద్దర్ ఏమీ ఆశించలేదని, ప్రజల స్వేచ్ఛను మాత్రమే ఆశించారని తెలిపారు.

**నాకు శత్రువు కావాలన్నా స్థాయి ఉండాలి**

'అధికారం వచ్చింది కదా, నిన్ను ఇబ్బంది పెట్టిన వారిని ఏమైనా చేయొచ్చు కదా' అని చాలామంది చెబుతున్నారని, కానీ, తాను ఎవరినీ శత్రువుగా చూడలేదని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తాను శత్రువుగా చూడాలన్నా వారికి ఒక స్థాయి ఉండాలని వ్యాఖ్యానించారు. తన కోపాన్ని ప్రదర్శించడానికిరాష్ట్రానికి ముఖ్యమంత్రిని కాలేదన్నారు. గ్రామీణ ప్రాంతంలో మధ్య తరగతి కుటుంబంలో పుట్టి, పెరిగిన తనకు ప్రజలు గొప్ప అవకాశాన్ని ఇచ్చారని, దీనిని 4 కోట్ల ప్రజల సంక్షేమం, అభివృద్ధి.. ఈ ప్రాంత అభ్యున్నతి కోసం వినియోగించకుండా.. ఎవరిపైనో కోపంతోనో, ఎవరో నచ్చలేదనో వారిపై వినియోగిస్తే తనకంటే మూర్ఖుడు వేరొకరు ఉండరన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తాను కర్మ సిద్ధాంతాన్ని ఎక్కువగా నమ్ముతానని, అందుకే, ఈ 20 నెలలుగా వారు చేసుకున్న పాపాలకు వారే పోతారని భావిస్తున్నానని చెప్పారు. వారి దుఃఖానికి తన గెలుపు చాలని.. తాను సీఎం కుర్చీలో కూర్చొని సంతకం పెడుతుంటే.. అదే వారి గుండెలపై గీత గీసినట్టు ఉంటుందని వ్యాఖ్యానించారు. ''నేను మీకంటే గొప్పవాడిని కాదు. పెద్దవాడిని కాదు. మీలో ఒకడిని. నాకొచ్చిన ఈ అవకాశం ఎంత కాలం నా దగ్గరుంటే అంతవరకూ పేదవారి కోసమే ఉపయోగిస్తాను. దేశం ఏర్పడి వందేళ్లు అయ్యే 2047 నాటికి దేశాన్ని 30ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తీసుకెళ్లే దిశగా ప్రధాని మోదీ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అప్పటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్2047' రూపొందించామని నీతి ఆయోగ్ సదస్సులో ప్రధాని మోదీకి తెలిపాను. అదే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. అప్పటి వరకు ప్రజా జీవితంలో క్రియాశీలంగా ఉండి.. నిరంతరం ప్రజల సమక్షంలో ఉంటూ పనిచేస్తాను'' అని స్పష్టం చేశారు.

**109 దేశాల సుందరీమణులతో తెలంగాణ గేయం పాడించా**

''ఇటీవల రాష్ట్రంలో భారత్ సమ్మిట్, మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించాం. ఆ సమయంలో వారికి బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయాన్నే చూపించారు కదా అని కొంతమంది అన్నారు. కానీ, వారికి తెలియనిది ఏమిటంటే.. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన 109 దేశాల సుందరీమణులతోపాటు ఆ దేశాల ప్రజలతో ఒక భవన నిర్మాణ మేస్త్రి అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని పాడించాను. వారికి ఆ భావన, స్ఫూర్తిని ఇవ్వగలిగాను. తెలంగాణ, తెలంగాణ తల్లి ఇలా ఉంటుందని వారికి చెప్పగలిగాను. ఇది నేను సాధించిన విజయం కాదా!?'' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. గతంలో సీఎంను కలవాలంటే అదొక గొప్ప సన్నివేశమని.. కానీ తమ ప్రభుత్వంలో ధర్మ గంట మాదిరిగా తాము ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని చెప్పారు. 'అంబేద్కర్ చెప్పినట్టు అద్దాల మేడలు, రంగుల గోడలు అభివృద్ధి కాదు. సంక్షేమం, అభివృద్ధి చిట్టచివరి పేదవాడికి కూడా చేరినప్పుడే నిజమైన విజయం. కానీ, చాలామంది మాత్రం అద్దాల మేడలు, రంగుల గోడలూ చూపించి.. ఇదే తెలంగాణ అభివృద్ధి, నమూనా అంటున్నారు. దానికి నేను, అందెశ్రీ వ్యతిరేకం. అందుకే రాష్ట్రంలోని ప్రతి పేదవాడూ తలెత్తుకుని ఆత్మ గౌరవంతో బతకాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నాం. 3.10 కోట్ల మంది ఆత్మ గౌరవంతో సన్న బియ్యంతో తింటున్నారు. రాష్ట్రంలో పేదలు ఆత్మ గౌరవంతో బతికేలా మా ప్రభుత్వం చేస్తోంది' అని రేవంత్ పేర్కొన్నారు. రేవంత్.. అన్నీ తానై రాష్ట్రాన్ని నడుపుతున్నారు: అందెశ్రీ సీఎం రేవంత్ రాష్ట్ర ప్రజల కలల సాకార దీప్తిగా, అన్నీ తానై రాష్ట్రాన్ని నడుపుతున్నారని, ఆయన తనపై 'అన్న' వాత్సల్యాన్ని అపారంగా కురిపిస్తున్నారని అందెశ్రీ వ్యాఖ్యానించారు. 'హసిత బాష్పాలు' పుస్తకాన్ని సీఎం రేవంత్ చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కేసీఆర్‌ను గద్దె దించి ప్రపంచ విజేత అయ్యాడని రేవంత్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**గిరిజన, అణగారిన వర్గాల గొంతుక శిబూసోరేన్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి**

ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూసోరేన్ గిరిజన, అణగారిన వర్గాల పక్షాన బలమైన స్వరం వినిపించారని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. గిరిజన సమాజ ప్రయోజనాల కోసం శిబూసోరెన్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఝార్ఖండ్‌లోని శిబూసోరెన్ సొంతగ్రామం రామ్‌గఢ్ జిల్లాలోని నమ్రాలో సంప్రదాయ గిరిజన ఆచారాలతో శనివారం నిర్వహించిన దిషోం గురు శ్రద్ధాంజలి కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శిబూసోరెన్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం శిబూసోరెన్ కుమారుడు, ఝార్ఖండ్ ప్రస్తుత ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌తో పాటు, ఆయన కుటుంబ సభ్యులను కలిసి సానుభూతిని తెలియజేశారు

## భారత్‌కు శుభాంశు శుక్లా.. మోదీతో భేటీ అయ్యే అవకాశం..!



ఈ కబురు: యాక్సియం-4 మిషన్ విజయవంతం తర్వాత తొలిసారి భారత్‌కు వస్తున్నానంటూ శుక్లా పోస్టు ద్వారా తెలిపారు. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు విమానంలో కూర్చున్నప్పుడు భావోద్వేగానికి గురైనట్లు తెలిపారు. మిషన్ కోసం గతేడాది నుంచి తన స్నేహితులు, కుటుంబసభ్యులకు దూరంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇది తనను ఎంతో బాధించిందన్నారు. వారిని కలిసి తన అనుభవాలను పంచుకునేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాను విమానంలో కూర్చొన్న ఫొటోను పంచుకున్నారు. ఆదివారం భారత్‌కు రానున్న శుక్లా.. సోమవారం మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈనెల 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవంలో కూడా శుక్లా పాల్గొంటారని వెల్లడించాయి.

ఇస్రో ఛైర్మన్‌కు తమిళనాడు ప్రభుత్వ పురస్కారం

ఇటీవల నిర్వహించిన యాక్సియం-4 మిషన్ ప్రయోగం విజయవంతమైంది. రోదసిలో 18 రోజులు గడిపి మానవాళికి ప్రయోజనం కలిగించే పలు ప్రయోగాలను నిర్వహించిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బృందం జులై 15న భూమికి తిరిగి వచ్చింది. వచ్చిన వెంటనే వ్యోమగాములను క్వారంటైన్ సెంటర్‌కు తరలించారు. వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ (పోలండ్), టిబర్ కపు ఈ బృందంలో ఉన్నారు

## పోలవరం కాఫర్ డ్యామ్‌పై ఎందుకు మౌనం?

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరమని మాట్లాడుతున్న కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరంను కూలవరం అనే దమ్ము, ధైర్యముందా? అని శనివారం ఒక ప్రకటనలో భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ''జాతీయ హోదా ఇచ్చి మరీ ఎన్డీయే ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్ఏ)కి కనిపించడం లేదా?. తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి...పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా. మేడిగడ్డ పిల్లర్లపై 24 గంటల్లోపే ఎన్‌డీఎస్ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లిన భాజపా నేతలు... కళ్ల ముందు కుంగిపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై ఎందుకు మౌనంగా ఉన్నారు' అని అన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు కూల్చివేతకు నాడు కుట్ర

ఈ కబురు,:ఫిల్మ్‌నగర్, న్యూస్‌టుడే: కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చివేసే కుట్ర జరిగిందని, దీని వెనుక కాంగ్రెస్, భాజపాలున్నాయని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. తెలంగాణభవన్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. 'కేసీఆర్‌ను గద్దెదింపడానికి కాంగ్రెస్, భాజపాలు కుట్రపన్నాయి. 2023 అక్టోబరు 21న మేడిగడ్డ బ్యారేజీ వద్ద పెద్దఎత్తున శబ్దాలు వచ్చాయని అక్టోబరు 22న మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజినీర్ ఫిర్యాదు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగితే శబ్దాలు రావు. ఇప్పటివరకు అసాంఘిక శక్తులు ఎవరో కనుక్కోలేదు. 2022లో రికార్డు స్థాయిలో వరదలొచ్చినా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు తట్టుకున్నాయి. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ మాత్రమే ఎందుకు కుంగిపోయింది? కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ రాయగానే ఎన్‌డీఎస్ఏ వచ్చింది. ఉత్తరాఖండ్‌లో మొత్తం డ్యామ్ కొట్టుకుపోతే అక్కడికి ఎన్‌డీఎస్ఏ ఎందుకు వెళ్లలేదు? మేడిగడ్డలో పిల్లరును ఎవరో పేల్చే కుట్ర చేశారు. మహదేవ్‌పూర్ పోలీసులు వెంటనే విచారణ చేసి ఉండాల్సింది. ఇప్పటికైనా సిట్ ఏర్పాటు చేసి నిజానిజాలు తేల్చాలి' అని ప్రభుత్వాన్ని కోరారు.



మొదటి పేజీ తరువాయి

# అక్రమ పద్ధతుల పై ప్రేక్షకపాత్ర పోషించలేం



ఈ కబురు: ఆక్యుపెన్సీ సర్టిఫికెట్(ఓసీ) తర్వాత సమర్పిస్తామంటూ కోర్టుకు హామీ ఇచ్చి విద్యుత్తు కనెక్షన్ పొందాక హామీని గాలికొదిలేస్తున్నారని, ఇలాంటి అక్రమ పద్ధతులపై ప్రేక్షక పాత్ర పోషించలేమని హైకోర్టు వ్యాఖ్యానించింది. జీహెచ్ఎంసీ అనుమతులతో సిల్ట్‌తోపాటు ఐదంతస్తుల భవనానికి విద్యుత్తు కనెక్షన్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ నాంపల్లికి చెందిన మహమ్మద్ ఆరిఫ్ రిజ్వాన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ నగేశ్ భీమపాక ఇటీవల విచారణ చేపట్టారు. పిటిషనర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ జీహెచ్ఎంసీ అనుమతుల ప్రకారం భవనాన్ని నిర్మించామని, విద్యుత్తు కనెక్షన్ కోసం అన్ని ఛార్జీలు చెల్లించగా కనెక్షన్ మంజూరు చేశారన్నారు. అయితే ఓసీ సమర్పిస్తేనే కనెక్షన్ ఇస్తామంటున్నారన్నారు. నిర్దిష్ట గడువులోగా ఓసీ సమర్పిస్తామని, కనెక్షన్ ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. టీజీఎస్పీడీసీఎల్ న్యాయవాది ఎన్. శ్రీధర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ గతంలో ఇలా చాలా మంది కోర్టు ముందు హామీ ఇచ్చి కనెక్షన్‌లు తీసుకున్నారని, తర్వాత సర్టిఫికెట్ సమర్పించలేదన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి గతంలో ఇదే హైకోర్టు నుంచి ఇలా ఉత్తర్వులు పొంది దుర్వినియోగం చేసిన ఉదంతాలు చాలా తన దృష్టికి వచ్చాయని, వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ఓసీ తర్వాత సమర్పిస్తామన్న హామీపై విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయలేమన్నారు. పిటిషనర్ జీహెచ్ఎంసీని సంప్రదించి ఓసీ పొందాలని, అది సమర్పించాక నిబంధనల ప్రకారం విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని ఎస్పీడీసీఎల్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు."అక్రమ నిర్మాణాలకు విద్యుత్తు కనెక్షన్‌లను పొందడానికి కోర్టులను అడ్డుపెట్టుకుంటున్నారు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ లేకుండా ఎస్పీడీసీఎల్ కనెక్షన్ నిరాకరిస్తే నిర్మాణదారులు కోర్టును ఆశ్రయించి తర్వాత సమర్పిస్తామన్న హామీ ఇవ్వడంతో కోర్టులు ఉత్తర్వులిస్తున్నాయి. కనెక్షన్ పొందిన తర్వాత ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ సమర్పించరు. అటు అధికారులూ నిర్మాణాలను తనిఖీచేయరు. తర్వాత నిర్మాణదారులు వాటిని ఇతరులకు విక్రయించేసి చేతులు దులిపేసుకుంటున్నారు. కొనుగోలు చేసినవారు ఇబ్బందులెదుర్కొంటున్నారు. కోర్టు భుజంపై తుపాకీపెట్టి ఉత్తర్వులు పొందుతామంటే అనుమతించబోం. ఇలాంటి పిటిషన్‌లు 1,500కు పైగా ఉన్నాయి. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ సమర్పిస్తేనే విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలి. హామీలపై ఆదేశాలు ఇవ్వలేం"

# ట్రంప్ ను కలిసింది అసలు పుతిన్ కాదా?..

## బాడీ డబుల్ పై జోరుగా చర్చ.. మోడీ, రాహుల్ కు బాడీ డబుల్?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ భేటీ ప్రపంచ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఉప్పు నిప్పులా ఉండే ఈ ఇరు దేశాధ్యక్షులు భేటీ కావడం సర్వత్రా ఉత్కంఠ రేపింది. అలాస్కా వేదికగా జరిగిన ఇరువురు నేతల భేటీ వాడీవేడీగా సాగుతుందని అంతా భావించారు. కానీ అందుకు పూర్తిగా భిన్నంగా ట్రప్‌పుతిన్ చాలా ఆత్మీయంగా కనిపిచండం అదరినీ ఆశ్చర్యపరిచింది. అంతా సాఫీగా జరిగిన ఈ భేటీపై ఇప్పుడు సరికొత్త చర్చ సోషల్ మీడియాలో జరుగుతోంది. ట్రంప్ ను కలిసింది నిజమైన పుతిన్ కాదని పుతిన్ 'బాడీ అంటూ జోరుగా చర్చ జరుగుతోంది. ట్రంప్ తో సమావేశంలో పుతిన్ హావభావాలపై నెటిజన్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**కనిపించని క్లాసిక్ కేజీబీ వాక్ స్టైల్:**

పుతిన్ అంటే వెంటనే గుర్తుకు వచ్చేది కేజీబీ వాకింగ్ స్టైల్. గతంలో రష్యాకు చెందిన కేజీబీ గూడాచారిగా పని చేసిన పుతిన్ కుడి చేతిన కదిలించకుండా ఎడమచేతిని కదిలిస్తూ నడుస్తుంటారు. ఇది ఆయన ట్రెండ్ గా మారిపోయింది. తాజాగా అయితే ట్రంప్ తో భేటీ సందర్భంగా పుతిన్ ట్రేడ్ మార్క్ అయిన గన్ స్లింగర్ వాక్ లేదని ముఖ్యంగా ఆయన తన కుడి చేతిని కలిలిస్తున్నాడని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అలాగే అతడి చెంపలు నునుపుగా ఉన్నాయని నిజమైన పుతిన్ కంటే ఎక్కువ జోయల్ గా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాడంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. అసలు పుతిన్ ఎక్కడో ఉంటే పుతిని బాడీ డబుల్ ట్రంప్ తో ఉన్నారంటూ ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమైన కార్యక్రమాలు, సమావేశాలకు పుతిన్ తన బాడీ డబుల్ ను పంపుతారనే ప్రచారం ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు ట్రంపుతో భేటీ విషయంలోనూ పుతిన్ అదే చేశారనే ప్రచారం జరుగుతోంది. ఈ భేటీ సందర్భంగా ట్రంప్ తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనశ్రేణిలో ప్రయాణించడం అందరిని ఆశ్చర్యపరిచింది. నిజానికి పుతిన్ ఎక్కడకు వెళ్లినా తనకంటే ముందే సొంత వాహన శ్రేణి అక్కడుంటుంది. అలాస్కాకు కూడా మాస్కో నంబర్ ప్లేట్ తో ఉన్న వాహనశ్రేణి చేరుకున్నప్పటికీ అనూహ్యంగా బీస్ట్ లో ప్రయాణించడం చర్చనీయాశం అయింది.

**రాజుల కాలం నుంచి రాహుల్ గాంధీ వరకు:**

అత్యంత ముఖ్యమైన నాయకులు, సినిమా స్టార్లు బాడీ డబుల్స్ ఉపయోగిస్తుంటారు. ప్రాచీన కాలంలో రాజులు, చక్రవర్తులు తమ యుద్ధాలకు లేదా ప్రజల వద్దకు తమ వంటి పోలికలతో ఉన్న వారిని పంపించే వారని చరిత్ర చెబుతోంది. రెండో ప్రపంచ యుద్ధంలో హిట్లర్ బాడీ డబుల్ ఉపయోగించారని ఇక సద్దాం హుస్సేన్ దగ్గర ఏకంగా 34 బాడీ డబుల్స్ ఉండేవారని అమెరికా గూఢచారి సంస్థలు ధృవీకరించారయి. తమ ప్రాణాలకు హాని కలగకుండా, గాయాలు కాకుండా తమ స్థానంలో తమ వంటి పోలికలతో ఉన్నవారిని ఉపయోగించడం ఇప్పటికీ కొనసాగుతోంది. భారత దేశ రాజకీయాల్లోనూ బాడీ డబుల్ మాట అప్పుడప్పుడు వినిపిస్తూనే ఉంటుంది. మోడీకి బాడీ డబుల్ ఉన్నారని ప్రచారం జరిగినా మోడీ పోలికలతో అనేక మంది సోషల్ మీడియాలో కనిపిస్తూనే ఉంటారు. ఇక భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బాడీ డబుల్డబుల్' ఉపయోగించారని బీజేపీ ఆరోపించింది. అసోంలో యాత్ర కొనసాగుతున్న సమయంలో బస్సులో కూర్చుని ప్రజలకు అభివాదం చేసిన వ్యక్తి రాహుల్ గాంధీ కాదని ఆయన బాడీ డబుల్ అంటూ ఆ రాష్ట్ర సీఎం హిమంత బిస్వా శర్మ ఆరోపించడం అప్పట్లో కలకలం రేపింది.

# జగ్గోపాల్‌రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది



ఈ కబురు,:మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను పరిశీలించాల్సిందిగా క్రమశిక్షణ కమిటీకి సిఫారసు చేసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై పరిశీలించమని క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవికి చెప్పామన్నారు. మంత్రి పదవి, ఇతర విషయాలపై ఎందుకు, ఎవరిని ఉద్దేశించి ఆ వాఖ్యలు చేశారో తెలుసుకుంటామని చెప్పారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అంటూ ఇటీవల వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. మార్వాడీలు మనలో ఒకరని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ వెనక్కి తగ్గే ప్రసక్తేలేదని, దీనిపై త్వరలోనే స్పష్టత వస్తుందని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. మరోవైపు త్వరలో సీఎం రేవంత్‌రెడ్డితో అసంఘటిత కార్మికుల సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల సమావేశంలో మహేశ్‌కుమార్‌గౌడ్‌తో పాటు కేకేసీ నేషనల్ ఛైర్మన్ ఉదిత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

**పోలవరం కాఫర్ డ్యామ్ కొట్టుకుపోయినా కనిపించడం లేదా?: కేటీఆర్**

"పోలవరంలో కాఫర్ డ్యామ్ (ప్రాజెక్టు నిర్మాణం కోసం మట్టితో ఏర్పాటు చేసిన తాత్కాలిక కట్టడం) రెండోసారి కొట్టుకుపోయినా జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎస్ఏ)కు కానరావడం లేదా...? కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు పోలవరంను కూలవరం అనే దమ్ము, ధైర్యం ఉందా...?" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా...? అంటూ శనివారం ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల వేళ అత్యంత అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై కేవలం 24 గంటల్లోపే ఎన్‌డీఎస్ఏను దించి.. బీఆర్ఎస్‌పై బురదజల్లిన బీజేపీ నేతలు.. కళ్లముందు రెండోసారి కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. 2020లో పోలవరం డయాఫ్రమ్ వాల్ రెండేళ్లకు కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు పలుకు లేదని, రెండుసార్లు కాఫర్ డ్యామ్ గోదావరి పాలైనా.. తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నుల్ కుప్పకూలి 8 మంది చనిపోయినా ఎన్‌డీఎస్ఏ

# సరిహద్దు సమస్యలపై చర్చలు.. భారత పర్యటనకు చైనా విదేశాంగ మంత్రి

ఈ కబురు,: తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్‌లో ఇరు దేశాల మధ్య ఘర్షణతో స్తంభించిన భారత్‌చైనా దౌత్య సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పలు దౌత్య సంబంధాలపై ఇరుదేశాలు చర్చలు జరుపుతున్నాయి. ఇందులో భాగంగా చైనాభారత్ సరిహద్దు సమస్యలపై చర్చలు జరపడానికి చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యి (Wang Yi) వచ్చే వారం భారత్‌కు రానున్నట్లు ఆ దేశ విదేశాంగ శాఖ (MFA) వెల్లడించింది. మూడు రోజుల పర్యటనలో భాగంగా వాంగ్ యి ఆగస్టు 18 నుంచి 20 వరకు భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ (Ajit Doval), విదేశాంగ మంత్రి జైశంకర్ సహా పలువురు మంత్రులతో సమావేశమవ్వనున్నట్లు సమాచారం.కొవిడ్ 19, గల్వాన్ సంఘర్షణల నేపథ్యంలో భారత్‌చైనాల మధ్య పలు విభేదాలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఇటీవల లద్దాఖ్ సరిహద్దులో బలగాల ఉపసంహరణ, గస్తీ పునఃప్రారంభం, నేరుగా విమాన సర్వీసుల పునరుద్ధరణ, కైలాస మానససరోవర్ యాత్ర పునఃప్రారంభం వంటి విషయాల్లో ఇరుదేశాలు పలు ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో వాంగ్ యి పర్యటన కీలకంగా మారనున్నట్లు చైనా విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ భేటీలో ఇరుదేశాల మధ్య దౌత్య, వాణిజ్య సహకార సంబంధాలను పునరుద్ధరణకు కృషి చేస్తామని పేర్కొంది. ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ (S Jaishankar), జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ సైతం చైనాలో పర్యటించిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ సైతం త్వరలో చైనా పర్యటనకు వెళ్లనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.



# ప్రాజెక్టులకు జోరుగా వరద!

ఈ కబురు,: పరీవాహక ప్రాంతాల్లో వర్షాలతో గోదావరి, కృష్ణా ప్రాజెక్టులకు వరద పోటెత్తుతోంది. ఎగువ గోదావరి ప్రాజెక్టులు జలకళతో ఉట్టిపడుతున్నాయి. శనివారం సింగూరు ప్రాజెక్టుకు 31,421 క్యూసెక్కుల వరద రాగా.. 43 వేల క్యూసెక్కులకు దిగువకు వదిలిపెట్టారు.



నిజాంసాగర్ ప్రాజెక్టుకు 37 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రికార్డయింది. మరో కీలక ప్రాజెక్టు శ్రీరాంసాగర్‌కు 1.04 లక్షల క్యూసెక్కుల వరద రాగా, 4,952 క్యూసెక్కులను విడిచిపెట్టారు. కడెం ప్రాజెక్టుకు 2 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. అంతేస్థాయిలో కిందకు విడిచిపెడుతున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 48,046 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 12,986 క్యూసెక్కులను దిగువకు వదిలారు. అప్పర్ మానేరుకు 925 క్యూసెక్కులు, మిడ్ మానేరుకు 12 వేల క్యూసెక్కులు, లోయర్ మానేరుకు 682 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రికార్డయింది. ఇక లోయర్ గోదావరిలో ప్రాణహితపై ఉన్న మేడిగడ్డ బ్యారేజీకి 3.73 లక్షల క్యూసెక్కుల వరద రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు.

సమ్మక్కసాగర్(తుపాకులగూడెం) బ్యారేజీకి 3.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 3.84 లక్షల క్యూసెక్కులను వదిలిపెట్టారు. సీతమ్మ సాగర్ (దుమ్ముగూడెం)కు 1.69 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. ఔట్‌ఫ్లో 1.69 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇక కృష్ణాబేసిన్‌లో ఎగువన ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టుకు 80 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. అంతేస్థాయిలో కిందికి వదిలారు. నారాయణపూర్‌కు 50 వేల క్యూసెక్కుల వరద రాగా.. 49,500 క్యూసెక్కులను వదిలారు. జూరాల ప్రాజెక్టుకు 1.10 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 97 వేల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. తుంగభద్ర జలాశయానికి 40 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 55 వేల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 1.91 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. ఔట్‌ఫ్లో 2.01 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ఇక నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 1.99 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. 2.12 లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. ప్రాజెక్టు 22 గేట్ల నుంచి నీటిని దిగువకు వదులుతుండటంతో చూసేందుకు పర్యాటకులు బారులు తీరుతున్నారు. ఇటు పులిచింతల ప్రాజెక్టుకు 1.90 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. 1.96 లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది.

# ఆదిలాబాద్ వణికింది.. ములుగు మునిగింది..



ఈ కబురు: వెంకటాపురం, భూపాలపల్లి కలెక్టరేట్: రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఉత్తర తెలంగాణ జిల్లాలు వణికిపోతున్నాయి. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కుండపోతగా వాన కురిసింది. ముఖ్యంగా మన్యం జిల్లాలైన ఉమ్మడి ఆదిలాబాద్, ములుగు జిల్లాలు శనివారం అత్యంత భారీ వర్షాలతో అతలాకుతలమయ్యాయి. ఆదిలాబాద్ జిల్లాలో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరు గంటల వ్యవధిలోనే కుంభవృష్టి కురిసింది. రాష్ట్రంలో అత్యధికంగా ములుగు జిల్లా గోవిందరావుపేటలో 22 సెం.మీ కురిసింది. ఆదిలాబాద్ జిల్లా తాంసిలో 17.3 సెం.మీ నమోదైంది. మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో ఉదయం 89.30 గంటల మధ్య కేవలం గంటన్నర వ్యవధిలో కుండపోతగా 12.5 సెం.మీ వాన కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 560 ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ, ఇంద్రవెల్లి, సాత్నాల, ఇచ్చోడ, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం, మంచిర్యాల జిల్లా భీమిని, నెన్నెల, జైపూర్ ప్రాంతాల్లో గంటల వ్యవధిలోనే భారీ వర్షం నమోదైంది. వర్షప్రభావిత ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాలను వరద చుట్టుముట్టింది. సుభాష్‌నగర్‌లో ఓ ఇంటిపై చిక్కుకున్న నలుగురు కుటుంబ సభ్యులను ఎన్‌డీఆర్ఎఫ్ సభ్యులు తాళ్ల సాయంతో సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. జీఎస్ ఎస్టేట్, శాంతినగర్, రవీంద్రనగర్, వికలాంగులకాలనీ, టీచర్స్‌కాలనీ, లక్ష్మీనగర్ నీట మునిగాయి. కుమురం భీం జిల్లా కెరమెరి మండలంలో అనార్‌పల్లివాగు పొంగిపొర్లడంతో కరంజీవాడ, అంద్‌గూడ, బోరిలాల్‌గూడ, గోండుగూడ, లక్మాపూర్ గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. జైనథ్ మండలంలో తరోడా వాగు పొంగిపొర్లడంతో వంతెన దాటుతూ వాగులో చిక్కుకున్న లారీ డ్రైవర్లను జైనథ్ పోలీసులు తాళ్ల సాయంతో వెలుపలికి తీసుకొచ్చారు. బాసర క్షేత్రం వద్ద గోదావరి నీటిమట్టం అమాంతం పెరిగింది.

ములుగుపై కుండపోతఉమ్మడి వరంగల్‌లో ములుగు మండలం బుద్దారం రహదారిలోని రాళ్ల వాగు ఉప్పొంగి అప్రోచ్ రోడ్డును ముంచెత్తడంతో పది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వెంకటాపురం మండలంలోని పలువాగులు ప్రమాదకరంగా ప్రవహించడంతో మూడు గ్రామాలకు రవాణా నిలిచిపోయింది. ఏటూరునాగారం మండలం దొడ్లమల్యాల, చెల్పాకఎలిశెట్టిపల్లి గ్రామాల మధ్య జంపన్నవాగు ఉద్ధృతితో రాకపోకలు స్తంభించాయి. ఆవలి ప్రాంతంలోని కొండాయి, మల్యాల, గోవిందరాజులకాలనీ, ఎలిశెట్టిపల్లి, కన్నాయిగూడెం మండలం ఐలాపురం గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. వాజేడు మండలంలోని బొగత జలపాతానికి వరద ఉద్ధృతి తీవ్రంగా ఉండటంతో పర్యాటకుల సందర్శనను నిషేధించారు. గోవిందరావుపేట మండలం పస్రామేడారం మధ్య రాష్ట్రీయ రహదారిని బాంబులమోరీ వద్ద వరద ముంచెత్తడంతో రవాణా ఆగిపోయింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో పెగడపల్లి కేశవాపూర్ మధ్యనున్న లోలెవెల్ కల్వర్టు పై నుంచి పెద్ద వాగు పొంగిపొర్లడంతో మార్గం బంద్ అయ్యింది. రెండు వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో సుమారు 19 గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో ఐదు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ ఎలర్ట్ ప్రకటించింది. ఆదివారం ఈ జిల్లాల్లో 20 సెం.మీ.కి పైగా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. మరో తొమ్మిది జిల్లాలకు ఆరెంజ్ ఎలర్ట్, 11 జిల్లాలకు ఎల్లో ఎలర్ట్ ప్రకటించింది.రెడ్ ఎలర్ట్ జిల్లాలు: భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, మహబూబాబాద్, హనుమకొండ, వరంగల్ఆరెంజ్ ఎలర్ట్: ఖమ్మం, సూర్యాపేట, జనగామ, సిద్దిపేట, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్

మెదక్ జిల్లా ఏడుపాయల్లోని వనదుర్గ ఆలయం ముందు పోటెత్తిన మంజీరా వరదనీరు. ప్రస్తుతం ఈ కారణంగా గత మూడు రోజులుగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురంలో ఉంచి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. వరద తగ్గేవరకు ఇదే పరిస్థితి.

నిర్మల్ జిల్లా కడెం జలాశయానికి దిగువన వరద ప్రవాహంలో ఓ వ్యక్తి అందరూ చూస్తుండగానే కొట్టుకుపోయాడు. ప్రాజెక్టుకు వస్తున్న వరద ప్రవాహానికి అనుగుణంగా అధికారులు శనివారం సాయంత్రం వరకు క్రమేణా 18 గేట్లు ఎత్తారు. జలాశయాన్ని సందర్శించేందుకు ఎవరినీ అనుమతించలేదు. కడెం మండలం కన్నాపూర్‌కు చెందిన తిప్పిరెడ్డి గంగాధర్ (42).. సమీపంలోని రైతులు వారిస్తున్నా వినకుండా ఉద్ధృతంగా పారుతున్న నదిలోకి వెళ్లాడు. అదే సమయంలో మరిన్ని గేట్లు ఎత్తడంతో వరద పెరిగింది. దీంతో నీటిమధ్యలోని ఓ బండరాయిపై చాలాసేపు నిల్చున్నాడు. విషయం తెలిసి పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడికి పరుగుతీశారు. ఎన్డీఆర్ఎఫ్ బృందం అతని వద్దకు వెళ్లబోతుండగానే గంగాధర్ నీటిలో దూకి.. ఈదడానికి ప్రయత్నిస్తూ గల్లంతయ్యాడు.

# రష్యా చమురుపై ‘వెనకడుగు లేదు’!

**భారత్ దిగుమతులు యథాతథం**
**ఆగస్టులో రోజుకు 2 మి.బ్యారెల్‌లు**
**జులైలోని 1.6 మి. బ్యారెల్లతో పోలిస్తే ఇది అధికం**

**దిల్లీ: రష్యా నుంచి చమురు దిగుమతి ఆపడం లేదంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు టారిఫ్‌లు విధించినప్పటికీ.. రష్యా చమురు కొనుగోళ్లను భారత రిఫైనరీలు యథాతథంగానే కొనసాగిస్తున్నాయి. ఆగస్టులో రష్యా నుంచి చమురు కొనుగోళ్లు రోజుకు 2 మిలియన్ బ్యారెళ్లకు పెరగడం గమనార్హం. జులైలో ఇది రోజుకు 1.6 మిలియన్ బ్యారెళ్లుగా ఉంది.**




**ఎందుకు పెరిగిందంటే..**
ఆగస్టులో ఇరాక్, సౌదీ అరేబియా నుంచి చమురు దిగుమతి తగ్గడం వల్లే రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ రిఫైనరీలు పెంచుకున్నట్లుగా తెలుస్తోంది. జులైలో ఇరాక్ నుంచి చమురు కొనుగోలు రోజుకు 9,07,000 బ్యారెళ్లుగా ఉండగా.. ఆగస్టులో 7,30,000 బ్యారెళ్లకు ఇది తగ్గింది. సౌదీ అరేబియా నుంచి చమురు కొనుగోలు కూడా రోజుకు 7,00,000 బ్యారెళ్ల నుంచి తగ్గి 5,26,000 బ్యారెళ్లకు పరిమితమైంది. ఇక ఆగస్టు తొలి అర్ధభాగంలో మొత్తంగా రోజుకు 5.2 మిలియన్ బ్యారెళ్ల చమురును భారత్ దిగుమతి చేసుకుందనే అంచనా ఉండగా.. ఇందులో 38 శాతం వరకు రష్యా నుంచే వచ్చినట్లు అంతర్జాతీయ విశ్లేషణ సంస్థ కెప్లర్ వెల్లడించిన వివరాల ఆధారంగా తెలుస్తోంది.

**ఒప్పందాలు చేసుకోవడం వల్లే..**
‘జులై ఆఖర్లో ట్రంప్ అదనపు టారిఫ్‌ల ప్రకటన వచ్చింది. అయితే జూన్, జులై ప్రారంభంలోనే ఆగస్టుకు సంబంధించిన చమురు కొనుగోళ్ల నిర్ణయాలు జరుగుతుంటాయి. అందుకే ఆగస్టులో రష్యా నుంచి భారత్‌కు ముడి చమురు దిగుమతులు పెరిగి ఉంటాయ’ని కెప్లర్ పరిశోధనా విశ్లేషకుడు సుమిత్ రిటోలియా తెలిపారు. టారిఫ్‌ల కారణంగా చమురు కొనుగోళ్ల విషయంలో రిఫైనరీలు కొత్తగా ఏమైనా నిర్ణయాలు తీసుకుంటే ఆ ప్రభావం సెప్టెంబరు ఆఖరు నుంచి కనిపిస్తుందని వెల్లడించారు. అంతేకాకుండా రష్యా నుంచి కొనుగోళ్లను తగ్గించుకోవాల్సిందిగా రిఫైనరీలకు భారత ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదనే విషయాన్ని కూడా ఆయన గుర్తుచేశారు.

**ఐఓసీ, బీపీసీఎల్ ఏమంటున్నాయంటే**
‘మాకు రష్యా నుంచి చమురు కొనమని కానీ కొనొద్దనీ కానీ ప్రభుత్వం ఎలాంటి సూచనలు ఇవ్వలేదు. అలాగే రష్యా చమురు దిగుమతులను పెంచుకునేందుకు లేదా తగ్గించుకునేందుకు మేం ప్రయత్నాలు కూడా చేయడం లేదు’ అని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) ఛైర్మన్ అరవిందర్ సింగ్ సాహ్నీ తెలిపారు. ఏప్రిల్ జూన్‌లో ఐఓసీ శుద్ధి చేసిన ముడి చమురులో సుమారు 22 శాతం వరకు రష్యా నుంచి దిగుమతి చేసుకున్నదేనని అన్నారు. మున్ముందు కూడా ఈ పరిమాణం ఇంతే స్థాయిలో కొనసాగే అవకాశం ఉందని చెప్పారు. మరోవైపు రష్యా నుంచి చమురు దిగుమతుల వాటా జూన్‌లోని 34 శాతంతో పోలిస్తే జులైలో తగ్గిందని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) డైరెక్టర్ రామకృష్ణ గుప్తా తెలిపారు. అమెరికా కొత్తగా ఎలాంటి ఆంక్షలు విధించకుంటే ఈ ఏడాది మిగతా కాలంలోనూ రష్యా నుంచి చమురు దిగుమతుల వాటా 3035 శాతంగానే కొనసాగుతుందని అన్నారు.

**ఎటూ తేల్చుకోలేని స్థితిలో భారత్: జీటీఆర్ఐ**
అమెరికా అదనపు టారిఫ్‌ల విషయంలో ఎలా ముందుకెళ్లాలనే దానిపై నిర్ణయం తీసుకోవడం భారత్‌కు కష్టంగా మారిందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) అభిప్రాయపడింది. టారిఫ్‌లు తగ్గించాలంటూ అమెరికాతో చర్చలు జరపాలా? ప్రత్యామ్నాయ విపణులను అన్వేషించాలా? రష్యా చమురు దిగుమతులు ఆపేయాలా?.. ఇలా ఎటూ తేల్చుకోలేని స్థితిలో భారత్ ఉందని తెలిపింది.

# రుణగ్రహీతలకు ఎస్‌బీఐ షాక్.. హోమ్ లోన్‌పై వడ్డీరేట్ల పెంపు

**ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కస్టమర్లకు షాకిచ్చింది. గృహ రుణాలపై వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. కొత్త రుణ గ్రహీతలకు ఈ పెంపు వర్తిస్తుందని తెలిపింది. సవరించిన వడ్డీరేట్లు ఆగస్టు 1 నుంచే అమల్లోకి వచ్చినట్లు వెల్లడించింది.**




కాల వ్యవధిని బట్టి ఈ గృహ రుణాల వడ్డీరేట్లలో వ్యత్యాసం ఉంటుంది. అయితే, ఈ రేట్ల గరిష్ఠ పరిమితిని ఇప్పుడు ఎస్‌బీఐ పెంచేసింది. ఇప్పటివరకు ఈ బ్యాంకులో గృహ రుణ రేట్లు 7.50శాతం నుంచి 8.45శాతంగా ఉండగా.. తాజా నిర్ణయంతో ఇది 7.50శాతం నుంచి 8.70 శాతానికి పెరిగింది. అంటే తక్కువ సిబిల్ స్కోరు ఉండేవారికి ఇకపై అధిక వడ్డీరేట్లకు గృహ రుణాలు అందించనుంది.

“సిబిల్ స్కోరు, ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు ఆధారంగా విధించే వడ్డీరేట్లలో ఎస్‌బీఐ మార్పులు చేసింది. గృహ రుణాలపై మార్జిన్ పెంచుకునేందుకే వడ్డీరేట్లను పెంచాం. అయితే, ఈ పెంపు కేవలం కొత్త కస్టమర్లకు మాత్రమే. ఇప్పటికే తీసుకున్న గృహరుణాలకు ఇది వర్తించదు” అని బ్యాంకు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కాగా.. దీనిపై ఎస్‌బీఐ నుంచి అధికారిక ప్రకటన రాలేదు.

మరో ప్రభుత్వ రంగ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా తమ గృహరుణాలపై వడ్డీరేట్లను సవరించింది. గతంలో 7.35శాతం ఉండగా.. ఇప్పుడు దాన్ని 10 బేసిస్ పాయింట్లు పెంచి 7.45శాతానికి తీసుకొచ్చింది. ఎస్‌బీఐ నిర్ణయంతో మిగతా ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు కూడా హోమ్ లోన్‌పై వడ్డీరేట్లను పెంచే అవకాశం ఉంది.




## కేవలం 300 మందికే ఈ బ్యాట్‌మాన్ ఎడిషన్: ధర ఎంతంటే?

మహీంద్రా & మహీంద్రా దేశీయ మార్కెట్లో 'బీఈ 6 బ్యాట్‌మాన్' ఎడిషన్ లాంచ్ చేసింది. ఈ కారు ధర రూ.27.79 లక్షలు. కంపెనీ ఈ మోడల్ కోసం ఆగస్టు 23 నుంచి బుకింగ్స్ స్వీకరించడం ప్రారంభించనుంది. డెలివరీలు సెప్టెంబర్ 20న బ్యాట్‌మ్యాన్ డే సందర్భంగా మొదలవుతాయి. కాగా సంస్థ దీనిని 300 యూనిట్లకు మాత్రమే పరిమితం చేసింది. అంటే దీనిని 300 మంది కస్టమర్లు మాత్రమే కొనుగోలు చేయడానికి సాధ్యమవుతుంది. మహీంద్రా బీఈ 6 బ్యాట్‌మ్యాన్ ఎడిషన్.. కస్టమ్ శాటిన్ బ్లాక్ బాడీ కలర్‌తో వస్తుంది. ముందు డోర్స్ మీద బ్యాట్‌మ్యాన్ డెకాల్స్, టెయిల్‌గేట్‌పై డార్క్ నైట్ బ్యాడ్జ్, ఫెండర్‌పై బ్యాట్‌మ్యాన్ లోగో, బంపర్ & రివర్స్ లాంప్ ఉన్నాయి. బ్రేక్‌లు, స్ప్రింగ్‌లు ఆల్కెమీ గోల్డ్ పెయింట్ పొందాయి. ఇది చూడగానే ఒక సూపర్ హీరోను గుర్తుకు తెస్తుంది.

మహీంద్రా బ్యాట్‌మ్యాన్ ఎడిషన్.. 79 kWh బ్యాటరీ ప్యాక్‌తో.. ఒకే ఫుల్ ఛార్జ్‌పై 682 కి.మీ రేంజ్ అందిస్తుంది. ఇందులోని ఎలక్ట్రిక్ మోటారు 286 హార్స్ పవర్, 380 న్యూటన్ మీటర్ టార్క్ ఉత్పత్తి చేస్తాయి. పనితీరు పరంగా ఉత్తమంగా ఉంటుందని సమాచారం.

మహీంద్రా బీఈ 6 బ్యాట్‌మ్యాన్ ఎడిషన్ లోపల కూడా అద్భుతమైన ఇంటీరియర్ డిజైన్ పొందుతుంది. డాష్‌బోర్డ్‌పై ఆల్కెమీ గోల్డ్‌లో నంబర్ ఉన్న బ్యాట్‌మ్యాన్ ఎడిషన్ ప్లేక్, ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్ కోసం చార్‌కోల్ లెదర్ & గోల్డ్ సెపియా స్టిచింగ్‌తో కూడిన స్వెడ్ లెదర్ అపోల్‌స్ట్రే వంటివి ఉన్నాయి. గోల్డ్ యాక్సెంట్‌లు స్టీరింగ్ వీల్, ఇన్ టచ్ కంట్రోలర్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్ వరకు విస్తరించి ఉండగా, బ్యాట్ లోగో బూస్ట్ బటన్, సీట్లు మొదలైనవాటిపై కనిపిస్తాయి.

# కృత్రిమ మేధ మానవాళిని తుడిచిపెట్టేస్తుంది: గాడ్‌ఫాదర్ ఆఫ్ ఏఐ

**సాంకేతిక రంగంలో కృత్రిమ మేధ సంచలనాలు సృష్టిస్తోన్న విషయం తెలిసిందే. ఓపెన్‌ఏఐ సంస్థ రూపొందించిన ‘చాట్‌జీపీటీ’ సైతం దీనిపైనే ఆధారపడి పనిచేస్తోంది. అయితే, అత్యాధునిక ఏఐ వ్యవస్థలను సరిగ్గా వినియోగించుకోకపోతే ప్రమాదాలు పొంచి ఉన్నాయనే వాదనలు ఉన్నాయి. ‘గాడ్‌ఫాదర్ ఆఫ్ ఏఐ’గా గుర్తింపు పొందిన జాఫ్రీ హింటన్ సైతం తాజాగా ఇదే విషయాన్ని వెల్లడించారు. లాస్ వెగాస్‌లో జరిగిన Ai4 సమావేశంలో మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఏఐ మానవాళిని తుడిచిపెట్టే అవకాశం ఉందని అన్నారు. దీనిని నివారించడానికి భావోద్వేగ స్పందనలు కలిగి ఉండేలా ఏఐ వ్యవస్థను తీసుకురావాలని చెప్పారు. మానవుల సంరక్షణ పట్ల వాటికి అవగాహన కల్పించాలని సూచించారు.**





ప్రస్తుతం ఏఐ వ్యవస్థలు మానవుల నియంత్రణలోనే ఉన్నాయని.. ఎప్పటికీ ఇలాగే కొనసాగుతాయని మాత్రం చెప్పలేమని జాఫ్రీ హింటన్ అన్నారు. భవిష్యత్తులో ఏఐ మానవమేధస్సును అధిగమించిన తర్వాత మనం పెట్టిన పరిమితులను దాటగలిగే మార్గాలను అది అన్వేషిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల ఓ ఏఐ వ్యక్తిగత రహస్యాలు బయటకు చెప్పేస్తానంటూ ఇంజినీర్‌ను బెదిరించడాన్ని ఆయన ఉదహరించారు. భవిష్యత్తులో మానవులు ఇటువంటి అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అందుకే తల్లీబిడ్డల రీతిలో భావోద్వేగ స్పందనలు కలిగి ఉండేలా ప్రత్యేక ఏఐ వ్యవస్థను రూపొందించాలని సూచించారు. తద్వారా మానవాళికి ముప్పు తగ్గే అవకాశం ఉంటుందన్నారు.

ఏఐతో ప్రమాదాలు ఉన్నప్పటికీ ఆరోగ్య రంగంలో దాని వినియోగంతో ఎన్నో ప్రయోజనాలు పొందొచ్చని గాడ్‌ఫాదర్ ఆఫ్ ఏఐ తెలిపారు. ఔషధ అభివృద్ధి, క్యాన్సర్ చికిత్సలో పురోగతి, ముందస్తు రోగ నిర్ధరణ, చికిత్స ప్రణాళికకు ఎంతగానో సహకరిస్తుందని అన్నారు. ఏఐని మించిన సాంకేతికతతో మరో ఐదు నుంచి ఇరవై ఏళ్లలో కృత్రిమ సాధారణ మేధస్సు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు.



# రూ.14వేల కోట్లకు కంపెనీ అమ్మేసి.. రూ.13వేల కోట్లు విరాళమిచ్చేసిన సీఈఓ

సాధారణంగా బిలియనీర్లు తమకున్న సంపదలో కొంతమొత్తాన్ని దాతృత్వ కార్యక్రమాలకు కేటాయించడం చూస్తూనే ఉంటాం. ఈ సీఈఓ కూడా అలాంటి నిర్ణయమే తీసుకున్నారు. అందులో వింతేముంది అంటారా..? ఆయన తన సంపదలో చాలా తక్కువ మొత్తాన్ని ఉంచుకుని సింహభాగాన్ని విరాళంగా ఇచ్చేశారు. ఏకంగా రూ.13వేల కోట్లను దానం చేసి గొప్ప మనసు చాటుకున్నారు. ఆయనే యాడ్ టెక్ కంపెనీ యాప్‌నెక్సస్ మాజీ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు బ్రియాన్ ఓ కెల్లీ. ఫార్చ్యూన్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.

యాప్‌నెక్సస్ కంపెనీలో బ్రియాన్‌కు 10శాతం వాటాలున్నాయి. ఈ కంపెనీని 2018లో ఏటీఅండ్‌టీ సంస్థకు విక్రయించారు. ఈ అమ్మకంతో బ్రియాన్‌కు 1.6 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.14వేల కోట్లు) ఆదాయం దక్కింది. దీంతో ఆయన రాత్రికి రాత్రే బిలియనీర్ అయిపోయారు. కానీ, ఆ సంపదను ఆయన అట్టిపెట్టుకోలేదు. తన కుటుంబం భవిష్యత్తు అవసరాల కోసం కేవలం 100 మిలియన్ డాలర్లు మాత్రమే ఉంచుకుని.. మిగతా 1.5 బిలియన్ డాలర్లను (దాదాపు రూ.13.14వేల కోట్లు) కొన్ని ఛారిటీ సంస్థలకు విరాళంగా ఇచ్చేశారు. వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా నిరాడంబర జీవనశైలిని కొనసాగించేందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు బ్రియాన్ వెల్లడించారు.

“బిలియనీర్‌గా ఉండటంపై నాకు ఆసక్తి లేదు. అదంతా హాస్యాస్పదంగా అనిపిస్తుంది. అందుకే నాకు, నా కుటుంబానికి ఎంత డబ్బు అవసరమో అంతే ఉంచుకోవాలని అనుకున్నా. దీని గురించి నా భార్యతో చర్చించా. మేం లెక్కలేసుకుని, భవిష్యత్తు అవసరాల కోసం 100 మిలియన్ డాలర్లు ఉంచుకోవాలని అనుకున్నాం. బిలియనీర్ లైఫ్‌స్టైల్ అంటే నాకు పెద్దగా నచ్చదు. లగ్జరీగా పిల్లలను పెంచడం కంటే.. జీవితం విలువను వారికి నేర్పించాలి” అని బ్రియాన్ అభిప్రాయపడ్డారు. ఈ కంపెనీని విక్రయించిన తర్వాత.. ఆయన స్కోప్3 అనే స్టార్టప్ సంస్థను ప్రారంభించారు.

# మస్క్ తొలగించిన సీఈవో.. మళ్లీ ‘ప్యారలల్’గా దూసుకొచ్చాడు!

ట్విట్టర్ మాజీ సీఈవో పరాగ్ అగర్వాల్ మళ్లీ టెక్ రంగంలోకి అడుగుపెట్టారు. ఆయన స్థాపించిన కొత్త ఏఐ స్టార్టప్ ‘ప్యారలల్ వెబ్ సిస్టమ్స్’ ఇటీవలే 30 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.250 కోట్లు) పెట్టుబడులను సమీకరించింది. ఖోస్లా వెంచర్స్, ఇండెక్స్ వెంచర్స్, ఫస్ట్ రౌండ్ క్యాపిటల్ వంటి ప్రముఖ వెంచర్ క్యాపిటల్స్ ఈ సంస్థలో పెట్టుబడి పెట్టాయి.





**ఏఐకి బ్రౌజర్ ఇచ్చినట్లే!**
ప్యారలల్ వెబ్ సిస్టమ్స్ ఒక క్లౌడ్‌బేస్డ్ ఏఐ రీసెర్చ్ ప్లాట్‌ఫారమ్. ఇది ఏఐ మోడల్‌స్‌కు రియల్ టైమ్ వెబ్ డేటాను యాక్సెస్ చేయగలిగే సామర్థ్యాన్ని కల్పిస్తుంది. సాధారణంగా ఏఐలు ట్రైనింగ్ డేటాపై ఆధారపడతాయి. కానీ లైవ్ వెబ్ సమాచారం చదవడం, నిజమైన సమాచారం గుర్తించడం, సమాధానాలపై విశ్వాస స్థాయిని అంచనా వేయడం వంటివి ప్యారలల్ ప్రత్యేకతలు.

**మానవుల కంటే మెరుగైన అన్వేషణ**
ఈ స్టార్టప్ అభివృద్ధి చేసిన అల్ట్రా8ఎక్స్ అనే రీసెర్చ్ ఇంజిన్ 30 నిమిషాల పాటు లోతైన వెబ్ అన్వేషణ చేయగలదు. ఇది ఓపెన్‌ఏఐ జీపీటీ5 తో సహా మానవ రీసెర్చర్ల కంటే 10 శాతం మెరుగైన పనితీరును చూపిందని సంస్థ పేర్కొంది.

**ట్విట్టర్ నుంచి టెక్ రీ-ఎంట్రీ**
2022లో ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన తర్వాత, సీఈవో పదవిలో ఉన్న పరాగ్ అగర్వాల్‌ను ఎలాన్ మస్క్ తొలగించారు. ఆ తర్వాత పరాగ్ పాలో ఆల్టోలోని కాఫీ షాపుల్లో రీసెర్చ్ పేపర్లు చదువుతూ, కోడ్ రాస్తూ గడిపారు. హెల్త్‌కేర్ ఏఐ స్టార్టప్ ఆలోచించినా, చివరికి ఏఐకి రియల్ టైమ్ వెబ్ డేటాను విశ్వసనీయంగా అందించాలన్న లక్ష్యంపై దృష్టి పెట్టారు.

**మస్క్‌తో రూ.420 కోట్ల సెవరెన్స్ వివాదం**
పరాగ్ అగర్వాల్ ఇంకా 50 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.420 కోట్లు) సెవరెన్స్ పేమెంట్ కోసం మస్క్‌తో కోర్టులో పోరాటం చేస్తున్నారు. మస్క్ “ఫర్ కాస్” అనే కారణంతో చెల్లింపును నిలిపివేశాడు.

# అన్ని వేళ్లు నావైపే.. తప్పంతా నాదేనట!: మలైకా అరోరా

**బాలీవుడ్ నటి మలైకా అరోరా ప్రేమలో ఓడిపోతూనే ఉంది. మలైకా.. 1998లో నటుడు అర్బాజ్ ఖాన్‌ను పెళ్లాడింది. వీరికి 2002లో కుమారుడు అర్హాన్ ఖాన్ జన్మించాడు. మొదట్లో బాగానే ఉన్న దంపతులు తర్వాత దూరంగా ఉండటం మొదలుపెట్టారు. 2017లో విడాకులు తీసుకున్నారు. అయితే పిల్లాడి బాధ్యతను మాత్రం ఇద్దరూ తీసుకున్నారు. అనంతరం మలైకా.. నటుడు అర్జున్ కపూర్‌తో ప్రేమలో పడింది.**



**దంపతులుగా విడిపోయినా..**

ఏళ్ల తరబడి రిలేషన్‌లో ఉన్న వీరు పెళ్లి చేసుకోవడమే ఆలస్యం అని అంతా అనుకున్నారు. అంతలోనే ఈ ప్రేమప్రయాణానికి ఫుల్‌స్టాప్ చెప్తూ బ్రేకప్ చెప్పుకున్నారు. తాజాగా మలైకా కో పేరెంటింగ్ గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. మేమిద్దరం భార్యాభర్తలుగా విడిపోయినా పిల్లాడి కోసం తల్లిదండ్రులుగా నిలబడ్డాం. ఇప్పుడు వాడికి 22 ఏళ్లు. తల్లి దగ్గర ఏం మాట్లాడాలి? తండ్రి దగ్గర ఎలా ఉండాలి? అనేది బాగా తెలుసు.

**కోరుకున్నవన్నీ జరగవు**

కాబట్టి ఇప్పుడు పరిస్థితులు అంత జటిలంగా లేవు. ఎవరి హద్దుల్లో వాళ్లం ఉన్నాం. విడాకుల వల్ల నా కొడుకు ఎఫెక్ట్ అవకూడదనుకున్నాను. అందుకే ఇద్దరం బాధ్యతలు తీసుకున్నాం. కానీ విడాకులు ప్రకటించగానే చాలామంది ఇలా చేస్తావా? ఇలా ఉండకూడదు అంటూ నాకు నీతులు చెప్పారు. నేనేమంటానంటే కొన్నిసార్లు బంధాలనేవి జటిలంగా ఉంటాయి. నా వివాహబంధం కొనసాగాలనే కోరుకున్నాను. కానీ, అది జరగలేదు. దానికి నేనేం చేయగలను?

**అమ్మ కష్టాలు**

అలా అని నేను ప్రేమపై విశ్వాసాన్ని కోల్పోయానని కాదు. ఏదో ఘోర తప్పిదం చేశాననీ కాదు. అందరూ తప్పంతా నాదే అన్నట్లు నావైపే వేలు చూపించారు. సెల్ఫిష్‌గా ఆలోచించానన్నారు. మీకలా అనిపించుండొచ్చు. కానీ, నేను ఆనందంగా ఉండాలనుకున్నాను. అందుకే ఆ బంధం నుంచి బయటకు వచ్చేశాను. ఇప్పుడు సంతోషంగా ఉన్నాను. ఇకపోతే నేను మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగాను. అమ్మ రోజంతా పని చేస్తూ బిజీగా ఉండేది. మాకోసం అహర్నిశలు శ్రమించింది. తన దగ్గరున్న వస్తువులమ్మేసి మరీ స్కూల్ ఫీజు కట్టేది.

**డబ్బు విలువ బాగా తెలుసు**

అప్పుడు చెల్లిని నేనే చూసుకునేదాన్ని. కుటుంబం కోసం 17 ఏళ్లకే పని చేయడం మొదలుపెట్టాను. డబ్బు సంపాదించడమే నా లక్ష్యం. ఫ్రెండ్స్‌తో పార్టీలంటూ బయటకు వెళ్లేదాన్ని కాదు. ఇప్పటికీ డబ్బు విషయంలో నేనలాగే ఉంటాను. ప్రతి ఖర్చు పుస్తకంలో రాసుకుంటాను. మరీ ఖరీదైనవాటిని కొనుగోలు చేయడానికి ఇష్టపడను అని చెప్పుకొచ్చింది. కాగా 'చయ్య చయ్య' పాటతో ఫేమస్ అయిన మలైకా.. రాత్రైనా నాకు ఓకే (అతిథి), కెవ్వు కేక (గబ్బర్ సింగ్) పాటలతో టాలీవుడ్‌కు దగ్గరైంది.

# నెలసరిలో రాజకీయ పర్యటనలు.. వాష్‌రూమ్‌కి వెళ్లలేకపోతున్నాం: కంగనా రనౌత్



**సినిమాలలో కంటే రాజకీయాల్లోనే ఎక్కువ కష్టాలు అంటోంది నటి, ఎంపీ కంగనా రనౌత్. రాజకీయాల్లో ఉన్నప్పుడు నెలసరి సమయంలో కూడా కష్టపడాల్సి వస్తోందని చెబుతోంది. సామాన్య మహిళలే కాదు ఎంపీలు కూడా నెలసరి సమయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ బాధను వర్ణించడం కూడా అసాధ్యం అని చెబుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కంగనా.. సినిమా, రాజకీయ రంగాలను పోలుస్తూ..మహిళగా తాను ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించింది.**

'సినిమాలు చేసినప్పుడు నెలసరి సమయంలో అంత ఇబ్బంది పడేదాన్ని కాదు. షూటింగ్ సమయంలో హీరోయిన్స్‌కి సపరేట్ కారవాన్‌లు ఉంటాయి. మా కోసం ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. పిరియడ్ సమయంలో మరింత జాగ్రత్తగా చూసుకుంటారు. వాష్‌రూమ్‌లకు వెళ్లేందుకు సదుపాయం ఉంటుంది. విశ్రాంతి తీసుకోవచ్చు. టీమ్‌తో మాట్లాడి మనకు కావల్సినవన్నీ తెప్పించుకోవచ్చు. కానీ రాజకీయాల్లో అలా ఉండదు.

షెడ్యూల్ ముందే ఫిక్స్ అవుతుంది. ఒక్కోసారి పర్యటనలో భాగంగా రోజులకు 12 గంటల వరకు ప్రయాణించాల్సి వస్తుంది. కనీసం టాయిలెట్ వెళ్లడానికి కూడా వీలుపడదు. నాకే కాదు మహిళా ఎంపీలందరూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. అందరికి ఇది చిన్న సమస్యగా అనిపించొచ్చు కానీ.. ఇది చాలా పెద్ద ఇబ్బంది. దీన్ని వర్ణించడం కూడా అసాధ్యం' అని కంగనా చెప్పుకొచ్చింది.

హిమాచల్ ప్రదేశ్‌కి చెందిన రాజ్‌పుత్ కుటుంబంలో కంగనా.. 2006లో చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఏక్ నిరంజన్ సినిమాతో తెలుగు తెరపై మెరిసింది. హీరోయిన్‌గానే కాకుండా దర్శకురాలిగా, నిర్మాతగానూ రాణించింది. 2024లో జరిగిన లోకసభ ఎన్నికల్లో మండి నియోజకవర్గం (హిమాచల్ ప్రదేశ్) నుంచి కంగనా ఎంపీగా ఎన్నికయ్యారు

# నిర్మాతలు పెంచాలి.. ఫెడరేషన్ ఆలోచించాలి

గత కొన్నిరోజులుగా టాలీవుడ్ కార్మికులు సమ్మె చేస్తున్నారు. తమకు ఇచ్చే వేతనాలు 30 శాతం మేర పెంచాలని వర్కర్స్ కోరగా.. నిర్మాతలు వైపు నుంచి సానుకూల స్పందన అయితే రాలేదు. పలుమార్లు చర్చలు జరిగినప్పటికీ.. ఈ సమస్యకు పరిష్కారం దొరకట్లేదు. ఇది ఎప్పుడు ముగుస్తుందో తెలియట్లేదు. ఇలాంటి టైంలో పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి స్పందించారు. తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చారు.. 'సినీ కార్మికులు.. నిర్మాతలు కలసి చర్చించుకొని సమస్యను పరిష్కరించుకోవాలి. కార్మికులు అడుగుతున్న వేతనాలు నిర్మాతలు పెంచాలి. కార్మికులను గౌరవిస్తూ వాళ్ల హక్కులను కాపాడాలి. మూడు యూనియన్లకు వేతనాలు పెంచకుండా మిగతా యూనియన్లకు పెంచడం ఏమిటి? అందరితోపాటు వాళ్లకు పెంచాలి. నిర్మాతలు కోరుతున్న ఫ్లెక్సిబుల్ కాల్ షీట్ 9 నుంచి 9



గంటల విషయమై కార్మికులు కూడా ఆలోచించాలి. ప్రస్తుతం మారుతున్న జీవన విధానంలో 6 నుంచి 6 గంటల వరకు నిర్మాతలకు ఇబ్బంది అవుతోంది అందుకే ఫెడరేషన్ కూడా ఆలోచించాలి' 'త్వరగా ఇరువురు సమ్మె విరమించి మళ్లీ షూటింగ్స్‌తో కళకళ లాడాలి. కార్మికులు చర్చల ద్వారా సమస్య పరిష్కారం కాకపోతే నిరాహారదీక్ష చేస్తాం అని ఫెడరేషన్ సంఘాలు అంటున్నాయి. అక్కడివరకు పరిస్థితి రాకుండా చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకోవాలి' అని నారాయణమూర్తి చెప్పారు. మరి ఇండస్ట్రీలోని ఈ సమస్యకు ఎప్పుడు ఎండ్ కార్డ్ పడుతుందో చూడాలి?

# జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ.. లీగల్ థ్రిల్లర్ మూవీ ఎలా ఉందంటే?

**అభ్యంతరకర సన్నివేశాలు, సంభాషణలతో కొన్ని సినిమాలు వివాదానికి కేంద్ర బిందువుగా మారితే.. టైటిల్‌తో కొన్ని చిత్రాలు వివాదంలో చిక్కుకుంటుంటాయి. ఈ రెండో జాబితాలోని సినిమా 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' . ఈ చిత్రానికి, ఇందులోని కథానాయికకు జానకి పేరు పెట్టడంపై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. టైటిల్‌లో చిన్న మార్పుతో ('వి' యాడ్ చేశారు) ఎట్టకేలకు జులైలో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీ 'జీ 5' లో స్ట్రీమింగ్ అవుతోంది. సురేశ్ గోపి , అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాలో ఏముంది?**




జానకి విద్యాధరన్ (అనుపమ పరమేశ్వరన్) బెంగళూరులో ఐటీ ఉద్యోగం చేస్తుంటుంది. పండగ సెలబ్రేట్ చేసుకునేందుకు కేరళలోని సొంతూరికి వస్తుంది. స్నేహితులతో కలిసి బేకరీకి వెళ్లిన జానకిపై లైంగిక దాడి జరుగుతుంది. న్యాయ పోరాటంలో ఆమె ఎలాంటి సవాళ్లు ఎదుర్కొంది? గొప్ప పేరున్న అడ్వకేట్ డేవిడ్ (సురేశ్ గోపి) నిందితుల పక్షాన వాదించడానికి కారణమేంటి? తన ప్రమేయం లేకుండా కడుపులో పెరుగుతున్న బిడ్డను ప్రభుత్వమే చూసుకోవాలన్న జానకి విజ్ఞప్తిపై కేరళ హై కోర్టు ఎలా స్పందించింది?

న్యాయ పోరాటంలో యువతి గెలిచిందా, లేదా? అన్న పాయింట్‌తో రూపొందిన సినిమా ఇది. చెప్పే అంశం చిన్నదైనా ఆసక్తికరంగా తెరకెక్కించి, విజయం అందుకున్న దర్శకులు ఎందరో. ఈ విషయంలో మలయాళ డైరెక్టర్లు ముందుంటారు. కానీ ప్రవీణ్ నారాయణన్ ఆ మ్యాజిక్ క్రియేట్ చేయలేకపోయారు. అనవసర సన్నివేశాలతో సినిమాని రెండున్నర గంటలపాటు సాగదీశారు. ఇంతకు ముందు తెరకెక్కని కథా? అంటే అది కూడా కాదు. లీగల్ బ్యాక్‌డ్రాప్ మూవీ నుంచి సగటు ప్రేక్షకుడు ఆశించే వాద ప్రతివాదనల సీక్వెన్స్ మాత్రం వర్కౌట్ అయింది. కోర్టు రూమ్ ఎపిసోడే ఈ చిత్రానికి బలం.

ప్రారంభ సన్నివేశాలు నెమ్మదిగా సాగినా.. ఓ చర్చి ఫాదర్‌తో డేవిడ్ సమావేశమవడం నుంచి కథపై కాస్త ఆసక్తి కలుగుతుంది. డేవిడ్‌పై ప్రేక్షకుడు ఓ అంచనాకు వచ్చేస్తాడు. జానకి కేసులో నిందితుల తరఫున వాదించేందుకు డేవిడ్ ముందుకు రావడంతో కథ మలుపు తిరుగుతుంది. అప్పటి వరకూ పాజిటివ్‌గా ఉన్న డేవిడ్ నెగెటివ్‌గా కనిపిస్తాడు. సంఘటన గురించి జానకిని డేవిడ్ ప్రశ్నించే తీరు ఆకట్టుకుంటుంది. కావాలనే జానకి ఆయా యువకులపై ఆరోపణలు చేస్తోందా? అన్నంతగా వాదన కొనసాగుతుంది. తగిన ఆధారాలు కూడా సమర్పించడంతో న్యాయస్థానం ఆ కేసును కొట్టేస్తుంది. తండ్రిని కోల్పోవడం, కేసు ఓడిపోవడం, గర్భం దాల్చడం.. ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న జానకికి సపోర్ట్‌గా నిలిచే కానిస్టేబుల్ పాత్ర సెకండాఫ్‌లో కీలకం. తనదైన శైలి ఇన్వెస్టిగేషన్ చేసి జానకి కేసును రీ ఓపెన్ చేయించడం, ఆ కేసులో ఈసారి డేవిడ్ తన కూతురిని రంగంలోకి దింపడం ఆసక్తికరం. క్లైమాక్స్ ఊహించదగ్గదే.

కుటుంబంతో కలిసి చూడొచ్చా?: లైంగిక దాడికి గురైన కథానాయికకు.. సీతాదేవి మరో పేరైన జానకిని పెట్టడంపైనే సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేయడం గమనార్హం. ఇందులో ఇబ్బందికర విజువల్స్ లేవు. ఫ్యామిలీతో కలిసి చూడొచ్చు. మలయాళం, కన్నడ, తమిళ్, హిందీ ఆడియోతో స్ట్రీమింగ్ అవుతోంది. త్వరలో తెలుగులో స్ట్రీమింగ్ అయ్యే అవకాశాలున్నాయి.

**చివరిగా: జానకి.. జస్ట్ ఓకే!**

**గమనిక: ఈ సమీక్ష సమీక్షకుడి దృష్టి కోణానికి సంబంధించింది. ఇది సమీక్షకుడి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే!**

# కృష్ణాష్టమి నాడు.. కొడుకు గురించి నితిన్ పోస్ట్

**టాలీవుడ్ హీరో నితిన్.. గతేడాది సెప్టెంబరులోనే తండ్రిగా ప్రమోషన్ పొందాడు. అయితే అప్పటినుంచి కొడుకు ఫొటోలు, వీడియోలు లాంటివి పెద్దగా బయటపెట్టలేదు. అలానే పేరు ఏం పెట్టారనేది కూడా చెప్పలేదు. ఇప్పుడు మంచిరోజు చూసుకుని మరీ గుడ్ న్యూస్ చెప్పాడు. తన కుమారుడికి ఏం పేరు పెట్టామనేది సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు.**

2020లో నితిన్.. షాలినీ అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. వీళ్లిద్దరూ తొలుత ప్రేమించుకున్నారు. అనంతరం పెద్దల్ని ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. గతేడాది సెప్టెంబరు 6న తన భార్య పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన విషయాన్ని నితిన్ బయటపెట్టాడు. ఇప్పుడు దాదాపు 11 నెలల తర్వాత కృష్ణాష్టమి సందర్భంగా తన కుమారుడికి 'అవ్యక్త్' అని పేరు పెట్టినట్లు చెప్పుకొచ్చాడు.






నితిన్ సినిమాల విషయానికొస్తే.. గత కొన్నేళ్లలో వరసపెట్టి తీస్తున్న మూవీస్ అన్నీ ఫ్లాప్ అవుతూనే ఉన్నాయి. ఈ ఏడాది మార్చిలో 'రాబిన్ హుడ్' చిత్రంతో రాగా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టేసింది. గత నెలలో 'తమ్ముడు' అని పలకరించాడు. ఇది కూడా ఘోరమైన డిజాస్టర్‌గా మిగిలింది. ప్రస్తుతానికైతే 'బలగం' దర్శకుడు వేణు తీయబోయే 'ఎల్లమ్మ' అనే మూవీ చేయాల్సి ఉంది. మరి ఇది ఉంటుందా లేదా అనేది తెలియాల్సి ఉంది.

# రీసెంట్‌గా థియేటర్లలో.. ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్

**ఈ వారం థియేటర్లలోకి వచ్చిన 'కూలీ', 'వార్ 2'కి మిశ్రమ స్పందన వచ్చింది. కానీ వీకెండ్, సెలవులు కలిసి రావడంతో జనాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. మరోవైపు ఓటీటీల్లోనూ పలు కొత్త సినిమాలు రిలీజయ్యాయి. వీటిలో చాలా వరకు డబ్బింగ్ చిత్రాలే ఉన్నాయి. అయితే ఎలాంటి ప్రకటన లేకుండా రెండు తెలుగు మూవీస్ కూడా స్ట్రీమింగ్‌లోకి వచ్చేశాయి. ఇంతకీ ఏంటవి? ఎందులో చూడొచ్చు?**

**గత నెల తొలివారం థియేటర్లలోకి వచ్చిన 'వర్జిన్ బాయ్స్' సినిమా.. బాక్సాఫీస్ దగ్గర ఫెయిలైంది. కాకపోతే ఐఫోన్, డబ్బులు గిఫ్ట్స్ అనే ప్రమోషన్లతో వార్తల్లో నిలిచింది. అడల్ట్ కాన్సెప్ట్, యువతని టార్గెట్ చేసుకుని తీసిన ఈ చిత్రం..**




**ఇప్పుడు ఆహా, అమెజాన్ ప్రైమ్ ఓటీటీల్లోకి వచ్చేసింది. తెలుగులోకి అందుబాటులో ఉంది.**

మరోవైపు ఏప్రిల్ 25న థియేటర్లలో రిలీజైన 'సూర్యాపేట్ జంక్షన్' అనే తెలుగు సినిమా కూడా ఎలాంటి హడావుడి లేకుండానే ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ ఓటీటీలోకి వచ్చేసింది. ఈ మూవీ విషయానికొస్తే.. అర్జున్ (ఈశ్వర్) కాలేజీలో చదువుతూ స్నేహితులతో జాలీ లైఫ్ గడుపుతుంటాడు. జ్యోతితో (నైనా సర్వర్) ప్రేమలో పడతాడు. మరోవైపు నరసింహ (అభిమన్యు సింగ్) ఎమ్మెల్యే అయ్యే ప్రయత్నాల్లో ఉంటాడు. అయితే అర్జున్ స్నేహితుల్లో ఒకడైన శీను.. ఓ రోజు హత్యకు గురవుతాడు. శీనుని ఎవరు చంపారు? ఆ ఘటన వెనకున్న రాజకీయ కుట్ర ఏంటి? చివరకు ఏమైందనేదే స్టోరీ. ఈ రెండు సినిమాలతో పాటు వీకెండ్ ఓటీటీల్లో రిలీజైన వాటిలో 'జానకి. వి vs స్టేట్ ఆఫ్ కేరళ', 'గ్యాంబ్లర్స్', 'సూపర్ మ్యాన్' తదితర చిత్రాలు కూడా ఉన్నంతలో ఆసక్తి కలిగిస్తున్నాయి.

# మారణహోమం తలపించేలా 'బెంగాల్ ఫైల్స్' ట్రైలర్

'ది కశ్మీర్ ఫైల్స్'(2022) సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు సొంతం చేసుకున్నారు దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి. ఈ సినిమా తర్వాత ఆయన తెరకెక్కిస్తున్న చిత్రం 'బెంగాల్ ఫైల్స్'.. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్‌లు అందరినీ ఆకర్షించాయి. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, దర్శన్ కుమార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో బెంగాల్‌లో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను దేశ ప్రజలకు చూపించేలా ఈ చిత్ర కథనం ఉంటుంది. సెప్టెంబర్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ఈ మూవీ విడుదల కానుంది.







## ఆ దెబ్బకు అఫ్రిది నోరు మూశాడు: ఇర్ఫాన్ పఠాన్

పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది నోటి దురుసు ఇప్పుడే కాదు.. అతడు ఆడే రోజుల్లోనూ ఎక్కువే. దాంతో ఇర్ఫాన్ పఠాన్‌కూ ఓసారి చేదు అనుభవం ఎదురైంది. వెంటనే కౌంటర్ ఎటాక్‌తో అఫ్రిదికి ఇర్ఫాన్ సరైన గుణపాఠం చెప్పాడు. 2006లో పాక్ పర్యటనకు వెళ్లినప్పుడు జరిగిన ఆ సంఘటనను ఇర్ఫాన్ గుర్తు చేసుకున్నాడు. అఫ్రిది కాస్త పరుషంగా మాట్లాడేందుకు ప్రయత్నించాడని.. తాను కూడా తగ్గకపోవడంతో సైలెంట్ అయిపోయాడని తెలిపాడు.

"మేం 2006లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లాం. అప్పుడు ఇరు జట్ల ఆటగాళ్లు కరాచీ నుంచి లాహోర్‌కు ఒకే ఫ్లైట్‌లో ప్రయాణించాం. నా సీట్‌లో కూర్చొని ఉండగా అఫ్రిది వచ్చాడు. నా తలపై చేయి వేసి నిమురుతూ.. 'ఎలా ఉన్నావు బాబు?' అన్నాడు. 'నువ్వెప్పుడు నాకు తండ్రిగా మారావు?' అని ప్రశ్నించా. అతడివి పిల్ల చేష్టలు. నాకు స్నేహితుడు కూడా కాదు. ఆ తర్వాత కొన్ని అసభ్యకర పదాలు వాడాడు. నాకు కాస్త పక్కనే అతడి సీట్. మరోవైపు అబ్దుల్ రజాక్ సీట్‌లో ఉన్నాడు. అప్పుడు రజాక్‌ను 'ఇక్కడ ఏ మాంసం దొరుకుతుంది' అని అడిగా. కొన్ని రకాలను అతడు చెప్పాడు. వెంటనే ఇక్కడ కుక్క మాంసం దొరుకుతుందా? అని ప్రశ్నించా. రజాక్‌తోపాటు అటువైపుగా ఉన్న అఫ్రిది కూడా షాక్ అయ్యాడు. 'హే ఇర్ఫాన్, ఎందుకు అలా అన్నావు?' అని రజాక్ అడిగాడు. అప్పుడు నేను అన్న మాటలకు అఫ్రిది సైలెంట్ అయిపోయాడు. 'ఏం లేదు. అఫ్రిది కుక్క మాంసం తిన్నాడేమో.. చాలా సమయం నుంచి మొరుగుతూనే ఉన్నాడు' అని అనడంతో అఫ్రిది కాసేపు మారుమాట్లాడలేదు. తర్వాత ఏమన్నా సరే.. ఇదిగో అతడు అరుస్తున్నాడంటూ కామెంట్ చేసేవాడిని. ఆ సంఘటన నుంచి ఇంకెప్పుడూ నాతో మాటల యుద్ధం పెట్టుకోకూడదని అఫ్రిది భావించాడు" అని ఇర్ఫాన్ వివరించాడు.



## వేగంగా హాఫ్ సెంచరీ.. మరో టీ20 రికార్డ్ బ్రేక్ చేసిన డెవాల్డ్ బ్రెవిస్

దక్షిణాఫ్రికా ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా మూడు టీ20ల సిరీస్ నిర్వహించారు. ఇటీవల జరిగిన రెండో మ్యాచ్‌లో అజేయ శతకంతో సత్తా చాటిన సౌతాఫ్రికా విధ్వంసకర బ్యాటర్, ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ తరఫున ఆడిన డెవాల్డ్ బ్రెవిస్ మరోసారి విజృంభించాడు. శనివారం జరిగిన ఆఖరి, మూడో టీ20లో కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ ఫార్మాట్లో సౌతాఫ్రికా తరఫున ఇదే వేగవంతమైన అర్ధ శతకం. ఇంతకు ముందు ఈ రికార్డు జేపీ డుమిని పేరిట ఉండేది. అతడు 2009లో 31 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. అలాగే ఆస్ట్రేలియాపై కూడా ఇదే వేగవంతమైన హాఫ్‌సెంచరీ. ఇంతకు ముందు ఈ రికార్డు రవి బొపారా పేరిట ఉండేది. అతడు 2014లో 23 బంతుల్లో అర్ధ శతకం చేశాడు.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 20 ఓవర్లకు ఏడు వికెట్లు కోల్పోయి 172 రన్స్ చేసింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో డెవాల్డ్ బ్రెవిస్ (26 బంతుల్లో 53), రాసీ వాన్ డెర్ డస్సెల్ (26 బంతుల్లో 38 నాటౌట్) రాణించారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్ మూడు, జోష్ హేజిల్ వుడ్ , ఆడమ్ జంపా రెండేసి వికెట్లు పడగొట్టారు.

అనంతరం బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టు 19.5 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 173 పరుగులు చేసింది. ఆసీస్ బ్యాటర్లలో మిచెల్ మార్ష్ (54), గ్లెన్ మాక్స్‌వెల్ (62) రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో కోర్బిన్ బాష్ 3, కగిసో రబాడా, క్వేనా మఫాకా తలో 2, ఐదెన్ మార్క్రమ్ 1 వికెట్ తీసుకున్నారు. ఆస్ట్రేలియా జట్టు ఈ మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది.



## రొనాల్డో జట్టుతో గోవా సై

**ఢిల్లీ:** పోర్చుగల్ ఫుట్‌బాల్ సూపర్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో ప్రాతినిధ్యం వహిస్తున్న అల్ నాసర్ క్లబ్ (సౌదీ అరేబియా) జట్టుతో గోవా ఎఫ్‌సీ పోటీపడబోతోంది. ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ 2 టోర్నీలో భాగంగా గ్రూప్‌డిలో అల్ నాసర్‌తో పాటు గోవా కూడా బరిలో ఉంది. సెప్టెంబర్ 16న ఈ టోర్నీ ఆరంభం కానుంది. సౌదీ ప్రొ లీగ్‌లో మూడో స్థానంలో నిలిచిన రొనాల్డో నేతృత్వంలోని అల్ నాసర్.. ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ ఎలైట్ టోర్నీకి అర్హత సాధించడంలో విఫలమైంది. దీంతో ఛాంపియన్స్ లీగ్ 2 టోర్నీలో ఆడాల్సి వచ్చింది. గ్రూప్‌డిలో అల్ నాసర్, గోవాతో పాటు అల్ జారా (ఇరాక్), ఇస్తికాల్ (తజకిస్థాన్) కూడా ఉన్నాయి. 2025 సూపర్‌కప్‌లో విజేతగా నిలవడం ద్వారా గోవా ఎఫ్‌సీ ఈ టోర్నీలో క్వాలిఫయింగ్‌లో ఆడే అవకాశాన్ని సంపాదించింది. క్వాలిఫయింగ్‌లో అల్ నసీబ్‌ను ఓడించి ప్రధాన టోర్నీకి అర్హత సాధించింది. ఈ పోటీలు ఇంట బయట ఫార్మాట్లో జరుగుతాయి. భారత్‌లో జరిగే మ్యాచ్‌లో రొనాల్డో ఆడతాడా అనేది ఆసక్తికరం. 2021లో ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్‌లో ఆడిన గోవాకు ఈ టోర్నీలో ఆడబోతుండడం ఇది రెండోసారి. ఈ ఏడాది ఐఎస్ఎల్‌లో విజేతగా నిలవడం ద్వారా మోహన్ బగాన్ కూడా ఈ టోర్నీలో ఆడుతోంది. గ్రూప్‌సిలో ఆ జట్టు బరిలో ఉంది. మొత్తం 32 జట్లు 8 గ్రూప్‌లుగా విడిపోయి పోటీపడుతున్నాయి. ప్రతి గ్రూప్‌లో టాప్ 2 జట్లు నాకౌట్‌కు అర్హత సాధిస్తాయి.

# రిషబ్ పంత్ గాయం ఎఫెక్ట్.. సరికొత్త రూల్‌ను తీసుకురానున్న బీసీసీఐ!

**భారత క్రికెట్ నియంత్రణ బోర్డు దేశవాళీ క్రికెట్ సీజన్ 2025-26లో 'సీరియస్ ఇంజురీ రీప్లేస్‌మెంట్'సరికొత్త రూల్‌ను పరిచయం చేయనుంది. ఈ రూల్ ప్రకారం ఏ ప్లేయరైనా తీవ్రంగా గాయపడితే అతడి స్థానంలో 'లైక్ ఫర్ లైక్ రీప్లేస్‌మెంట్' మరొకరిని తీసుకోవచ్చు. అంటే ఉదహరణకు బౌలర్ గాయపడితే బౌలర్, బ్యాటర్ గాయపడితే బ్యాటర్‌ను భర్తీ చెయొచ్చు. టాస్ వేసే ముందు ఆయా జట్లు నలుగురు ఆటగాళ్లతో కూడిన జాబితాను అంపైర్‌లకు అందజేయాలి. ఎవరైనా గాయపడితే వారి నుంచే భర్తీ చేయాలి. ప్రస్తుతానికి ఈ రూల్ సీకే నాయుడు ట్రోఫీలో వర్తించనుంది.**



అహ్మదాబాద్‌లో జరుగుతున్న సెమినార్‌లో అంపైర్లకు ఈ మార్పు గురించి తెలియజేసేందుకు బీసీసీఐ ఒక ప్రత్యేక సెషన్‌ను నిర్వహించింది. అయితే ఈ ఏడాది జరగనున్న సయ్యద్ ముష్తాక్ అలీ లేదా విజయ్ హజారే ట్రోఫీలో బోర్డు ఈ ప్రవేశ పెట్టకపోవచ్చు. ఐపీఎల్ 2026, రంజీ ట్రోఫీ సీజన్‌లో ఈ కొత్త నియమాన్ని అమలు చేసే అవకాశముంది. అయితే గాయం తీవ్రతను బట్టి వైద్యుడిని సంప్రదించిన తర్వాత ఆటగాడిని రిప్లేస్ చేయాలా వద్దా అని నిర్ణయించే తుది అధికారం మ్యాచ్ రిఫరీదేనని బోర్డు అధికారి ఒకరు స్పష్టం చేశారు.

కాగా ఇంగ్లండ్ పర్యటనలో తీవ్రంగా గాయపడ్డ రిషబ్ పంత్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ ఈ కొత్త రూల్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్ సిరీస్‌లో పంత్ కాలు ఎముక విరిగిన కూడా బ్యాట్‌కు వచ్చి అందరిని ఆశ్చర్యపరిచాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కేవలం కంకషన్ సబ్‌స్ట్యూట్ (తలకు దెబ్బ)కు మాత్రమే రిప్లేస్‌మెంట్ అవకాశముంది.

# ఆసియాకప్.. శ్రేయస్ అయ్యర్‌కు మొండి చేయి తప్పదా?!

తెందూల్కర్ అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, భారతజట్టుకు మధ్య అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరిగింది. దీన్ని టీమ్ఇండియా 22తో సమం చేసుకుంది. ఈ టెస్ట్ సిరీస్ తర్వాత.. భారత జట్టు చూపంతా.. ఆసియా కప్ మీదే ఉంది. ఈ మెగా టోర్నీ టీ20 ఫార్మాట్లో.. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరగనుంది. ఈ సారి ఎలాగైనా ఆసియా కప్‌లో మెరుగైన ప్రదర్శన చేసి, రికార్డు స్థాయిలో 9వ సారి టైటిల్‌ను సొంతం చేసుకోవాలని టీమ్ఇండియా చూస్తోంది. భారత జట్టు చివరిగా 2023లో ఆసియా కప్‌ను సొంతం చేసుకుంది. అప్పటి ఫైనల్‌లో శ్రీలంకను 10 వికెట్ల తేడాతో ఓడించి భారత్ విజేతగా నిలిచింది.

ప్రస్తుత ఆసియా కప్‌నకు సంబంధించి భారతజట్టును ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో ప్రకటించే అవకాశం ఉంది. అయితే శ్రేయస్ అయ్యర్‌కు స్క్వాడ్‌లో చోటు దక్కుతుందో.. లేదో తెలియని పరిస్థితి. శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా డిసెంబర్ 2023లో టీ20ల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. టెస్ట్ ఫార్మాట్‌లోనూ అతడికి యశస్వి జైస్వాల్ , శుభ్‌మన్ గిల్ నుంచి గట్టిపోటీ ఎదురవుతోంది. దీంతో ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్.. కేవలం వన్డే మ్యాచ్‌లు మాత్రమే



ఆడగలుగుతున్నాడు.

సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో టీ20 టీమ్ అద్భుతంగా రాణిస్తోంది. దీంతో జట్టు కూర్పులో పెద్దగా మార్పులు, చేర్పులు చేసే సాహసం సెలెక్టర్లు చేసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో.. ఈ సారి కూడా శ్రేయస్ అయ్యర్‌కు మొండి చేయి తప్పకపోవచ్చు. వాస్తవానికి పొట్టిఫార్మాట్లో యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ స్థానాల గురించే అనిశ్చితి నెలకొంది. జట్టులో ఎవరుంటారు.. ఎవరు ఉండరో.. స్పష్టంగా తెలియాలంటే.. మరి కొన్ని రోజులు నిరీక్షించాల్సిందే.

శ్రేయస్ అయ్యర్ ఇప్పటి వరకు టీమ్ఇండియా తరఫున 51 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 1104 పరుగులు చేశాడు. ఇందులో 8 అర్ధ సెంచరీలున్నాయి. 74* వ్యక్తిగత అత్యధిక పరుగులు. ఐపీఎల్‌లో 133 మ్యాచుల్లో 2798 రన్స్ చేశాడు. ఇందులో 27 హాఫ్ సెంచరీలున్నాయి. అత్యధికంగా 97* పరుగులు చేశాడు. అలాగే 70 వన్డే మ్యాచుల్లో 2845 పరుగులు చేశాడు. ఇందులో 5 శతకాలు, 22 హాఫ్ సెంచరీలున్నాయి. 128* వ్యక్తిగత అత్యధిక స్కోర్. సుదీర్ఘ ఫార్మాట్లో 14 మ్యాచుల్లో 1287 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 5 హాఫ్ సెంచరీలున్నాయి.

# యాషెస్ ట్రిపుల్ సెంచరీ వీరుడు, ఆసీస్ దిగ్గజం కన్నుమూత

ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం బాబ్ సింప్సన్ కన్నుమూశాడు. క్రికెట్ ఆస్ట్రేలియా శనివారం ఈ విషయాన్ని వెల్లడించింది. 89 ఏళ్ల బాబ్ సింప్సన్ మరణ వార్తను ధ్రువీకరిస్తూ నివాళులు అర్పించింది. కాగా ఆస్ట్రేలియా క్రికెట్ నిర్మాణంలో బాబ్ సింప్సన్‌ది కీలక పాత్ర.

**కెప్టెన్‌గా, కోచ్‌గా**

ఆటగాడిగా, కెప్టెన్‌గా, కోచ్‌గా సేవలు అందించిన బాబ్ సింప్సన్.. అన్ని పాత్రల్లోనూ అత్యుత్తమంగా రాణించాడు. ఆసీస్ బెస్ట్ ఓపెనర్లలో ఒకడిగా గుర్తింపు పొందిన ఆయన.. 1957 1978 మధ్య అంతర్జాతీయ క్రికెట్ ఆడాడు. మొత్తంగా 62 టెస్టుల్లో 4500కు పైగా పరుగులు సాధించాడు. అత్యుత్తమ బ్యాటర్‌గా రాణించడంతో పాటు.. బెస్ట్ స్లిప్ ఫీల్డర్‌గా, పార్ట్‌టైమ్ లెగ్ స్పిన్నర్‌గానూ బాబ్ సింప్సన్ గుర్తింపు పొందాడు.

**యాషెస్ ట్రిపుల్ సెంచరీ వీరుడు**

ఇక ఇంగ్లండ్‌తో ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో సాధించిన ట్రిపుల్ సెంచరీ బాబ్ సింప్సన్ కెరీర్‌లోనే అత్యుత్తమమైనది. 1964లో మాంచెస్టర్‌లో జరిగిన టెస్టు మ్యాచ్‌లో బాబ్ 311 పరుగులతో సత్తా చాటాడు. కాగా 1968లోనే రిటైర్మెంట్ ప్రకటించిన బాబ్ సింప్సన్.. దశాబ్ద కాలం తర్వాత మళ్లీ జాతీయ జట్టులోకి వచ్చాడు. వరల్డ్ సిరీస్ సందర్భంగా రీఎంట్రీ ఇచ్చాడు.

**దిగ్గజాల రూపకల్పనలో**

ఇక 1986లో కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన బాబ్ సింప్సన్.. యువ ఆటగాళ్లను మెరికల్లా తీర్చిదిద్దాడు. క్రమశిక్షణ, ఫిట్‌నెస్, ప్రొఫెషనలిజంలో నిక్కచ్చిగా ఉంటూ.. జట్టు దిశను మార్చివేశాడు. స్టీవ్ వా, షేన్ వార్న్, గ్లెన్ మెగ్రాత్ వంటి ఆటగాళ్లను తీర్చిదిద్దడంలో బాబ్‌ది కీలక పాత్ర. ఆయన నేతృత్వంలో ఆస్ట్రేలియా 1987 వరల్డ్‌కప్ గెలవడంతో పాటు 1989లో యాషెస్ సిరీస్‌ను నిలబెట్టుకుంది. అదే విధంగా.. 1995లో వెస్టిండీస్‌పై సిరీస్ విజయం సాధించింది.





**కొందరికి చండశాసనుడు**

ఇక బాబ్ సింప్సన్ తన సేవలకు గానూ 1965లో విజ్డన్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. ఆస్ట్రేలియన్ క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్, ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్ జాబితాల్లోనూ చోటు దక్కించుకున్నాడు. కోచ్‌గా ఉన్న సమయంలో కఠినంగా వ్యవహరించిన బాబ్ సింప్సన్ కొందరికి చండశాసనుడైతే.. మరికొందరికి మాత్రం తమను సరైన మార్గంలో నడిపించిన మెంటార్. కాగా బాబ్ సింప్సన్ సిడ్నీలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది.

# మ్యాక్స్‌వెల్ మెరుపులు.. ఓడిపోయే మ్యాచ్‌లో గెలిచిన ఆసీస్

**కెయిర్న్స్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన నిర్ణయాత్మక మూడో టీ20లో 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించింది. దీంతో మూడు టీ20ల సిరీస్‌ను 2-1 తేడాతో ఆసీస్ సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది.**

ప్రోటీస్ ఓపెనర్లు ఐడెన్ మార్క్రమ్(1), రికెల్టన్ త్వరగా ఔటైనప్పటికి మిడిలార్డర్‌లో డెవాల్డ్ బ్రెవిస్ మరోసారి మెరుపులు మెరిపించాడు. కాజాలి స్టేడియంలో బ్రెవిస్ సిక్సర్ల వర్షం కురిపించాడు. కేవలం 26 బంతులు మాత్రమే ఎదుర్కొన్న బ్రెవిస్.. 6 సిక్స్‌లు, ఒక ఫోర్ సాయంతో 53 పరుగులు చేశాడు. అతడితో పాటు వండర్ డస్సెన్(38), స్టబ్స్(25) రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఈల్లీస్ మూడు, జంపా, హాజిల్ వుడ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.



**మ్యాక్స్‌వెల్ మెరుపులు..**

అనంతరం 173 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 19.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేధించింది. లక్ష్య ఛేధనలో ఓపెనర్లు మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్ తొలి వికెట్‌కు 66 పరుగులు అందించారు. అయితే సఫారీ బౌలర్లు అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇవ్వడంతో ఆసీస్ వరుస క్రమంలో వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో గ్లెన్ మాక్స్‌వెల్ వీరోచిత పోరాటం కనబరిచాడు. ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగి తమ జట్టుకు సిరీస్ విజయాన్ని అందించాడు. మాక్స్ 36 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62 పరుగులతో ఆజేయంగా నిలిచాడు.

అతడితో పాటు కెప్టెన్ మిచెల్ మార్ష్(54) సూపర్ హాఫ్ సెంచరీతో రాణించాడు. ప్రోటీస్ బౌలర్లలో కార్బిన్ బాష్ మూడు వికెట్లు పడగొట్టగా.. రబాడ, మఫాక తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇక ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ఆగస్టు 19 నుంచి ప్రారంభం కానుంది.